VISALAANDHRA Phone No 5301 ఉదయం ★ ★ Regd No 203

విశాలాంధ్ర

70 Jk 88

సంపుటి 21 సంచిక 164 | విజయవాడ 10-9-71 శుక్రవారం | 6 పేజీలు 15 పై.

విశాలాంధ్ర	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రూ. 4-62	రూ. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	44-35	48 00

దినపత్రిక 15 పైసలు

ఆదివారం సంచిక 18 పైసలు

చందావివరాలు

యు. పి. లో అఖిలభారత వ్యవసాయ ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ఉత్తరప్రదేశ్ లోని పంత్ నగర్ (నైనిటాల్)లో అక్టోబరు 1 నుండి నాలుగు రోజులపాటు అఖిలభారత వ్యవసాయ ప్రదర్శన జరుగుతుంది. యు. పి. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ ప్రదర్శనను నిర్వహిస్తుంది.

ప్రజల మహోజ్వల భవిష్యత్తుకై ఎర్రజెండా క్రింద సమీకృతం కండి

యువలోకానికి భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం పిలుపు

న్యూఢిల్లీ సెప్టెంబరు 9

దేశ ప్రజల మహోజ్వల భవిష్యత్తుకై సోషలిజం, కమ్యూనిజం దిశగా దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు ఎర్రజెండా క్రింద సమీకృతమై, పార్టీలో చేరవలసిందిగా యువతరానికి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేడు పిలుపిచ్చింది.

కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ మహాసభ సందర్భంగా యువకులకు విజ్ఞప్తి చేస్తూ కార్యదర్శి వర్గం విడుదల చేసిన ప్రకటన పూర్తి పాఠం యిలా వున్నది.

దేశంలో సామాన్య ప్రజలలో కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని ప్రచారంచేసే ఉద్దేశంతో ఎర్రజెండా త్రైమాసం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని యువ కమ్యూనిస్టులు తీసుకోవటంపట్ల కార్యదర్శి వర్గం గర్వపడుతున్నది. సంతోషం వ్యక్తం చేస్తున్నది. దేశ ప్రజలలో ప్రత్యేకంగా యువతరంలో పార్టీ ప్రతిష్టను పెంచేందుకు సరైన సమయంలో ప్రయత్నం చేస్తున్న యువకమ్యూనిస్టులను కార్యదర్శి వర్గం అభినందిస్తున్నది. ఆధునిక చరిత్రలో ప్రత్యేక ప్రాముఖ్యత గల దశలో ప్రపంచం పయనిస్తున్నది. ఇతర రాజకీయ వ్యవస్థ లన్నింటికన్నా కమ్యూనిజం యొక్క ప్రాశస్త్యం, ఆధిక్యత ఎటువంటి అనుమానాలు లేకుండా రుజువయింది.

పెట్టుబడిదారీ వ్యవస్థ పతనం

పటిష్టవంతమైన సోషలిజంతో పోల్చి చూచినప్పుడు పెట్టుబడిదారీ వ్యవస్థలో అంతర్గతంగా వున్న వైరుధ్యాలు [illegible] అన్ని పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగం పెరిగిపోవటం యీ వ్యవస్థ హీనతను తెలియ చేస్తున్నది.

ఒకవైపు గుత్తాధిపత్యం పెరగటం, మరో వైపు దారిద్ర్యం, ద్రవ్యోల్బణం పెరగటంతో నైతిక, సామాజిక, సాంస్కృతిక, విద్యా విలువలు పడిపోయాయి. దానికి సంక్షోభంతో యిది సరికొత్త స్థాయికి చేరుకున్నది.

దీనితో పెట్టుబడిదారీ ప్రపంచం ఆర్థిక సామ్రాజ్యంయొక్క ద్రవ్య వ్యవస్థ యావత్తు కుప్పగా కూలిపోయింది.

సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాదం

సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాద స్వభావం యొక్క బీభత్సకాండను, హేయమైన చర్యలను వియత్నాం, కాంబోడియా, లావోస్, అరబ్ ప్రపంచంలోనూ, పోర్చుగల్ వలస ఆధిపత్యం క్రిందవున్న దక్షిణ ఆఫ్రికా, దక్షిణ రొడీషియాలలోను ప్రపంచం చూస్తున్నది. ఈ బీభత్సకాండను హేయమైన చర్యలను నాజీలను తలదన్నే యాహ్యాఖాన్ సైనికముఠా బంగ్లాదేశ్ లో తీసుకు వచ్చింది. దారుణమైన ఈ హత్యాకాండను కొనసాగించటంలో పాక్ సైనిక ముఠాకు ప్రపంచ సామ్రాజ్యవాదుల పూర్తి తోడ్పాటు వున్నది. మానవజాతిపైనే చరిత్రలో కనివినఎరుగనంతటి అతిదారుణమైన హత్యాకాండను కొనసాగించటంలో సామ్రాజ్యవాదుల [illegible]

(మిగతా 5 వ పేజీలో)

ప్రజాబాహుళ్యంతో సన్నిహిత సంబంధాల ఆవశ్యకత

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభలో శ్రీ రాజేశ్వరరావు ఉద్బోధ

కాన్పూరు, సెప్టెంబరు 9

దేశ రాజకీయాలు గుణాత్మకమైన మలుపు తీసుకోనున్న ప్రస్తుత సందర్భంలో ప్రజాబాహుళ్యంతో ఘనిష్ట సంబంధాలు ఏర్పరచుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు మహాసభను ప్రారంభిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు కార్యకర్తలను ఉద్బోధించారు.

ఈ మహాసభ 5 రోజులపాటు జరుగుతుంది.

శ్రీ రాజేశ్వరరావు తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు.

"భారతదేశం రాజకీయ మలుపులో వున్నది, కమ్యూనిస్టు పార్టీ దినదినాభివృద్ధి చెందటానికి దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా బాహుళ్యాన్ని నడిపించగలిగే మహోజ్వలమైన అవకాశం వుంది. కమ్యూనిస్టు పార్టీ [illegible] ప్రజాబాహుళ్యం [illegible] సంబంధాలు పెట్టుకోవాలి. పార్లమెంటరీ పంథాల ద్వారా దోపిడీని సాధించగలమన్న విషయాన్ని అధికంగా నొక్కిచెప్పిన ఫలితంగా యీ ప్రజా సంబంధాలు లేకుండా పోయాయి" అన్నారు.

శ్రీ రాజేశ్వరరావు మార్క్సిస్టు పార్టీ తీర్మానాలను [illegible] విమర్శించారు. ఈ పార్టీ సిద్ధాంతం, కార్యక్రమం, ఎత్తుగడలు, వ్యవహారాలు బాగా తయారైందని విమర్శించారు.

ఒమేగా బృందంచే నిరశనం

జెస్సోరీ జైలులో

కలకత్తా, సెప్టెంబర్ 9

జెస్సోరీ సెంట్రల్ జైలులో వున్న పదుగురు సభ్యులుగల ఒమేగా బృందం నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించినట్లు నేడిక్కడికి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ఢాకాలోని అమెరికా దౌత్య కార్యాలయం తనకీ వార్తను పంపిందని కలకత్తాలోని ఒమేగా బృందం [illegible] రోజర్ మోడీ తెలియజేశారు.

వార్షిక ప్రణాళికలో ఉపాధి కల్పనకు ప్రాధాన్యత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

1972-73 సంవత్సరానికి సాంవత్సరిక ప్రణాళిక తయారుచేయుటకు గాను, ప్రణాళికా సంఘం, కేంద్ర మంత్రిత్వశాఖల మధ్య చర్చలు సెప్టెంబరు 15వ తేదీ నుండి డిసెంబరు మొదటి వారం దాకా జరుగుతాయి.

ఈ లోపల మంత్రిత్వ శాఖలు సాంవత్సరిక ప్రణాళికలను తమ సూచనలను స్థిర పరుచుకుంటాయి.

సాంవత్సరిక ప్రణాళికలో ఉపాధికల్పన ప్రధానాంశంగా ఉండాలని ప్రణాళికా సంఘం మంత్రిత్వశాఖలకు నేడు రాసిన ఉత్తరంలో సూచించింది.

మంత్రి శ్రీ పెరుమాళ్లు రాజీనామాకై డిమాండ్

శాసనమండలిలో శ్రీ కె.యల్. మహేంద్ర

హైదరాబాద్, సెప్టెంబరు 9

సాంఘిక సంక్షేమశాఖా మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళపై తీవ్రమైన ఆరోపణలు వచ్చిన దృష్ట్యా, ఆయన రాజీనామా చేయాలని, ఆరోపణలపై బహిరంగ విచారణ జరిపించాలని, సాంఘిక సంక్షేమ వసతిగృహాల నిర్వహణపై నేడు శాసనమండలిలో చర్చను ప్రారంభిస్తూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె.ఎల్. మహేంద్ర డిమాండు చేశారు.

[illegible] తమ ధ్యేయమని చెప్పుకుంటున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి, తన మంత్రివర్గంలో కొందరిపై వచ్చిన తీవ్ర ఆరోపణల కేమని సమాధానం చెప్పగలరు. తమ మంత్రివర్గ సహచరులపై అనేకమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. వాటిపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏమి చర్యలు

(మిగతా 2 వ పేజీలో)

రత్నసభాపతి కంపెనీకి ప్రభుత్వం సరఫరాచేసిన

ముడిపదార్థాల దుర్వినియోగం

శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 9

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రత్నసభాపతికి చెందిన కంపెనీలో ప్రభుత్వం సరఫరా చేసిన పదార్థం దుర్వినియోగపరచ బడిందని సి. బి. ఐ. విచారణలో వెల్లడైందని నేడు శాసనసభలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి, శ్రీ వి. గోవర్ధన్ రెడ్డి నేడు అడిగిన మూడు స్వల్పవ్యవధి ప్రశ్నలకు సమాధానమిస్తూ [illegible] మంత్రి శ్రీ గుర్రం చిన్నవెంకన్న వెల్లడించారు.

ఈ మూడు ప్రశ్నలపై దాదాపు రెండు గంటలకు పైగా చర్చ జరిగింది. ప్రభుత్వ సభ్యులు ప్రతిపక్ష సభ్యులమధ్య వాదోపవాదాలు, [illegible] సవాళ్ళతో నిండి

(మిగతా 2వ పేజీలో)

ప్రకాశం పంతులుకు ఉభయసభల జోహారు

హైదరాబాద్, సెప్టెంబరు 9

కీర్తిశేషులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు శతజయంతి ఉత్సవ సందర్భంగా ఆయన సేవలను జోహార్పిస్తూ ప్రవేశపెట్టబడిన తీర్మానంపై నేడు శాసనసభలో అసంపూర్తిగా చర్చ జరిగింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ ప్రకాశం పంతులు సేవలకు జోహార్లు అర్పించారు. ఒంగోలు జిల్లాను ఏర్పాటుచేయటంతో ప్రకాశం పంతులు కలలు ఫలించాయని అనుకున్నారు.

కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ రాజేశ్వరరావు ప్రసంగిస్తూ శ్రీ ప్రకాశంపంతులు త్యాగశీలి అన్నారు. ప్రజలను సేవచేయటంలో అత్యంత ధైర్యాన్ని ప్రదర్శించారు. యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.

[illegible] సూచన

మద్రాసులోని "స్వరాజ్య భవన్"ను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలుచేసి ప్రకాశం పంతులు స్మృతి చిహ్నంగా వుంచాలని సండికేట్ సభ్యులు శ్రీ టి. పి. యస్. చలపతిరావు సూచించారు.

ఈ తీర్మానంపై చర్చలో ఇంకా శ్రీయుతులు డి. రాజారాం (ప్రజా) గౌతు లచ్చన్న

(మిగతా 2వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీలో చేరాలని 372 గిరిజనఖైదీల నిర్ణయం

శాసనసభలో హోంమంత్రి ధృవీకరణ: వారివిడుదలకై శ్రీ పూలసుబ్బయ్య డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబరు 9

రాజమండ్రి జైలులోవున్న 226 మంది, విశాఖపట్నం జైలులోవున్న 146 మంది గిరిజన ఖైదీలు, తాము కమ్యూనిస్టుపార్టీలో చేరుతున్నామని, నక్సలైట్లతో సంబంధం లేదని, ప్రభుత్వానికి వ్రాసిన మాట వాస్తవమని, ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలనలో వున్నదని హోం మంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

జైళ్ళలో వున్న గిరిజన ఖైదీలు తమకు నక్సలైట్ పార్టీతో సంబంధం లేదని, కమ్యూనిస్టు పార్టీలో చేరుతున్నామని ప్రకటించిన దృష్ట్యా, వారిని యింకా నక్సలైట్లుగానే పరిగణించి జైళ్ళలో వుంచటం న్యాయం కాదని వెంటనే వారిని విడుదల చేయాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య, కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ [illegible] అంతకుముందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శ్రీ నర్ల వేమయ్య అడిగిన ప్రధాన ప్రశ్నకు శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ 1971 మేనెలలో, గిరిజన ఖైదీలను విడుదల చేయవలసిందిగా కోరుతూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఒక మెమోరాండం యిచ్చిందని, దాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు.

లూనా-18 చంద్రునిపై దిగనున్నదా ?

మాస్కో, సెప్టెంబరు 9

లూనా 18 గురించి సోవియట్ యూనియన్ [illegible] సమాచారం యివ్వలేదు. మంగళవారం లూనా-18 చంద్రకక్ష్యలోకి చేరింది.

చంద్రునిపై లూనా-18 ని దింపాలని సోవియట్ ప్రయత్నిస్తున్నదని యు. ఎన్. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

గయ్యాళిఅమ్మకి ఎదురుచెప్పలేక
గడసరి ప్రియుడికి అడ్డుచెప్పలేక
కంగారుపడ్డ అందాలరాశి!
నేడే చూడండి!
ఏవిఎమ్ ప్రొడక్షన్స్ సమర్పించు
బొమ్మా బొరుసా
కథ-దర్శకత్వం: కె.బాలచందర్
AVM PRODUCTIONS







బంగ్లాదేశ్‌లో పదింట 9 వంతులు విముక్తం

భారత్‌లో బంగ్లాదేశ్ హైకమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

బంగ్లాదేశ్ భూభాగంలో పదింట తొమ్మిది వంతుల ప్రాంతం తమ ప్రభుత్వ అధీనంలో కలదని న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషనర్ కె. యం. షహాబుద్దీన్ నేడిక్కడ ప్రకటించారు.

నేడిక్కడ జరిగిన ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ, బంగ్లాదేశ్ పరిస్థితి గూర్చి ఆయన తెలియజేశారు.

ఇస్లామాబాదు రక్షణ ప్రదేశంగా భావించబడుతున్న ఢాకాలో గూడ పాక్ సైనికులకు రక్షణ లేదని ఆయన వెల్లడించారు.

విముక్తి పోరాటంలో తాము ఎంతో విజయాన్ని సాధించామన్నారు.

షహాబుద్దీన్‌తోపాటు ఆయన అనుచరుడు అముజుల్ హక్ కూడ ప్రెస్‌క్లబ్ సమావేశంలో పాల్గొన్నారు.

ముజిబుర్ రహ్మాన్ బంగ్లాదేశ్ ఒక్కదానికే చెందినవారు కాదని, ప్రపంచం మొత్తానికి చెందినవారని, ఆయన ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే శాంతికే ప్రమాదం ఏర్పడగలదని పశ్చిమ పాకిస్తాన్‌ను హక్ హెచ్చరించారు.

"మేము ఆయుధాలు లేనివాళ్ళం కాదు. శిక్షణ లేనివాళ్ళం గాదు. మద్దతు లేనివాళ్ళం కాదు" అని షహాబుద్దీన్, హక్‌లు స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులకు ఎక్కడి నుండి సహాయం అందుతున్నదో తెలియజేసేందుకు వారు నిరాకరించారు.

దురాక్రమణకు గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం జరపుతున్న తమకు అంతర్జాతీయ ప్రజానీకం సహాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దురాక్రమణదారునికి అన్ని రకాల సహాయాన్ని నిలిపి వేయాలని ఐక్యరాజ్య సమితికి, అంతర్జాతీయ ప్రజానీకానికి వారు విజ్ఞప్తి చేశారు. దురాక్రమణదారునికి గుణపాఠం చెప్పటంలో అంతర్జాతీయ ప్రజానీకం తటస్థంగా యుండు వైఖరిని విడనాడాలన్నారు.

బంగ్లాదేశ్ స్వతంత్రమైన దనుటలో ఎలాంటి భయాలు వుండనవసరం లేదని ఆవేశంగా హక్ చెప్పారు.

ప్రజలు తమంతటికి తామే ప్రకటితులు వటం వలన బంగ్లాదేశ్ ఉద్యమం వచ్చిందని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ సమస్య ప్రపంచ సమస్య

— కృష్ణమీనన్

ఐ.రా.స, సెప్టెంబరు 9

బంగ్లాదేశ్ సమస్య ప్రపంచ సమస్య అని, అది భారత్-పాకిస్తాన్ సమస్య కాదని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిచ్చట అన్నారు. వలసదేశాలకు స్వాతంత్ర్యం ప్రకటించదానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక కమిటీతో సంభాషిస్తూ ఆయన పై విధంగా అన్నారు. శ్రీ మీనన్ ప్రపంచ శాంతిసంఘ ప్రతినిధివర్గ సభ్యుని హోదాలో ఆ కమిటీతో చర్చలు జరిపారు.

బంగ్లాదేశ్ ప్రజల జాతీయ ఉద్యమ పోరాటాన్ని - ఆఫ్రికా ప్రజల జాతీయ ఉద్యమ పోరాటంతో పోల్చవచ్చని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ పోరాటాన్ని భారత్ - పాక్ సమస్యగా ప్రపంచం పరిగణిస్తే అది తీవ్రమైన పొరపాటు కాగలదని ఆయన హెచ్చరించారు.

"బంగ్లాదేశ్ పోరాటంలో మాకు జోక్యం లేదు. అయితే ఆఫ్రికా పోరాటాలను బలపరచినట్లే బంగ్లాదేశ్ పోరాటాన్ని కూడా మేము బలపరుస్తున్నాం" అని శ్రీ కృష్ణమీనన్ స్పష్టీకరించారు.

ప్రపంచంలో ఎక్కడా ఒక్క వలసదేశం కూడా వుండని శుభదినాన్ని చూడగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

Tenby Pilot

గత 40 సంవత్సరాలుగా ఆంధ్రదేశ అంతటా ప్రశస్తి గాంచినది. టెన్‌బీ సర్వీస్ మరియు షైప్ ఎలక్ట్రికల్ విడిభాగాలు ఉపయోగమునకు ఉత్తమమైనవి. మంచి నాణ్యతకు, మన్నికకు పేరుగాంచినవి.

టెన్‌బే ఇండియా డీలర్సును సంప్రదించండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(అటవీ శాఖ)

సామిల్లు డివిజన్ - రాజమండ్రి

సామిల్లు డివిజన్ కలప వేలం నోటీసు నిబంధనల ననుసరించి రాజమండ్రి (రూరల్) ధవళేశ్వరం సామిల్లులో నిల్వ యుంచబడిన సుమారు 100 ఘ. మీ॥ మారుజాతి సైజులు లాట్లవారీగా నుతేదీ 20-9-71ని. ఉదయం 8.30 గం॥ జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్ రాజమండ్రి వారిచేగాని, వారి అనుమతి పొందిన మరొకరిచేగాని బహిరంగముగ వేలం వేయబడును.

2. వేలంలో పాడదలచిన వారు, పాటకు పూర్వం రు. 300/-లు ధరావతు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారుడు అయినచో మరియొక లాటు పాడదలచిన ప్రతి లాటుకు రు. 300/-లు ధరావతు కట్టవలెను. హెచ్చుపాటదారుడు ఆవేలంలోపాట ముగింపు అయిన వెంటనే ధరావతుగాక పాట మొత్తంలో 1/10 వంతును సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతును మించినచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వాపసు చేయబడును. ఇతర షరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్ రాజమండ్రి లేక సామిల్లు సూపర్‌వైజరు ప్రభుత్వ సామిల్లు రాజమండ్రిలో గాని తెలుసుకొనవచ్చును.

సం॥ కె. సుబ్బారావు,
జిల్లా అటవీశాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

పాక్ కార్యాలయంలోని బంగ్లా ఉద్యోగులు

లండన్, సెప్టెంబరు 8

ఇప్పటి పాకిస్తాన్ హైకమిషన్‌లోని బెంగాలీ ఉద్యోగులు తమ దౌత్య పాసుపోర్టులను అందజేసేందుకు నిరాకరించారని తెలుస్తున్నది.

గత రాత్రిలోగా హైకమిషన్‌లోని ఉద్యోగులందరూ పాస్‌పోర్టులను అప్పగించాలని పాక్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గత రాత్రివరకూ బెంగాల్ ఉద్యోగులెవరూ పాస్‌పోర్టులను ఒప్పగించలేదని తెలుస్తున్నది.

ఒమేగా బృందం సహాయం

కలకత్తా, సెప్టెంబరు 8

ముగ్గురు సభ్యులుగల ఒమేగా కొత్త బృందం విముక్తి ప్రాంతాలలో ప్రజలకు సహాయాన్ని అందజేసేందుకు సెప్టెంబర్ 10 న బంగ్లాదేశ్‌లో ప్రవేశిస్తుంది.

సరిహద్దులను ఎక్కడ దాటి బంగ్లాదేశ్‌లో ప్రవేశించేది తెలియచేయలేదు. ఒమేగా నిర్వాహకులలో ఒకరయిన ఆర్. మోడి విలేకరులతో మాట్లాడుతూ వస్త్రాలు, మందులతో ఒకటన్ను సహాయ పదార్థాలను బృందం బంగ్లాదేశ్‌లోకి తీసుకువెళ్ళి పంపిణీ చేస్తుందని తెలిపారు.

మొదటి బృందం బంగ్లాదేశ్‌లో సహాయ పదార్థాలను పంపిణీచేసి సెప్టెంబర్ 6 వ తేదీన తిరిగి వచ్చింది.

శరణార్థుల రాక

షిల్లాంగ్, సెప్టెంబరు 8

మేఘాలయలోని బాలట్ గ్రామానికి గత 5 రోజులలో 65 వేల మంది శరణార్థులు వచ్చారు.

ఈ గ్రామంవద్ద ఏర్పాటు చేయబడిన నాలుగు శిబిరాలలో యిప్పటికే 40 వేలమంది శరణార్థులు వున్నారు.

సుప్రీం కోర్టులో కేరళచే దావా

కావేరినదీ జలాల సమస్యపై

తిరువనంతపురం, సెప్టెంబరు 8

కావేరి నదీ జలాల సమస్యపై సుప్రీం కోర్టులో ప్రత్యేకంగా దావా వేసే విషయాన్ని కేరళ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కావేరి నదీజలాల సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన దావాపై జరిగే విచారణలో తనను వాదిగా చేసుకోవాలన్న కేరళ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిన్న తిరస్కరించింది.

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై న్యాయసలహాదారులను సంప్రదిస్తున్నది.

కేరళ ప్రభుత్వం యీ వివాదంలో తమిళనాడు, మైసూరులను అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని పార్టీలుగా చేయవచ్చని ప్రభుత్వవర్గాలు తెలిపాయి.

కావేరినదీ జలాల సమస్యను ట్రిబ్యునల్‌కు నివేదించాలనే వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్నది.

సోవియట్, అమెరికా అధికార్ల చర్చలు

నౌకా ప్రమాదాల నివారణపై

వాషింగ్టన్, సెప్టెంబరు 8

సోవియట్, అమెరికా సైనిక నౌకలు ఢీ కొనకుండా యితర ప్రమాదాలకు గురికాకుండావుండే మార్గాలను పరిశీలించేందుకై సోవియట్, అమెరికా నావికదళాల అధికారులు అక్టోబరు 12 న మాస్కోలో సమావేశమవుతారు.

అమెరికా విదేశాంగశాఖ నేటిరాత్రి యీ విషయాన్ని ప్రకటించింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం రెండు అగ్రరాజ్యాలమధ్య యీ విధమైన చర్చలు జరగబోవటం యిదే ప్రథమం.

రత్న సభాపతి

(1 వ పేజీ తరువాయి)

పోయింది.

నేడు అసాధారణంగా ప్రశ్నోత్తరాల సమయం 11.30 గంటలదాకా జరిగింది.

ప్రతిపక్షసభ్యులు శ్రీయుతులు లచ్చన్న, పూల సుబ్బయ్య, మదన్ మోహన్, రాఘవరెడ్డి, ప్రగడ కోటయ్య, ప్రభృతులు వివిధ పార్టీలకు చెందిన సభ్యులతో ఒక హౌస్ కమిటీని నియమించి, విచారణ జరిపించవలసిందిగా డిమాండ్ చేశారు. అట్టి విచారణలో తాను దోషిగా తేలితే తాను రాజీనామా చేస్తానని శ్రీ రత్నసభాపతి పేర్కొన్నారు.

"ప్రతిభా ఇండస్ట్రీస్" అనే పేరుతో ఒక కంపెనీ కడపలో 1967 లో రిజిష్టరు చేయబడిందనీ, ఆస్ట్రియా నుండి యంత్రాల్ని దిగుమతి చేసుకోడానికి దరఖాస్తు పెట్టుకున్నామనీ, ఆ ఫ్యాక్టరీ శాసనసభ్యులు శ్రీ రత్నసభాపతిదని మంత్రి సమాధానంలో పేర్కొన్నారు.

ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించక ముందే దిగుమతి చేసుకున్న ముడిపదార్థాలను దుర్వినియోగపరిచారని డిపార్టుమెంటు విచారణలో, తర్వాత సి. బి. ఐ. విచారణలో తేలిందని పై ముడిపదార్థాల సరఫరాను ఆ ఫ్యాక్టరీకి ఆపివేయాల్సిందిగా ఎగుమతి దిగుమతుల శాఖను ప్రభుత్వం కోరిందని మంత్రి అన్నారు.

ఎగుమతి దిగుమతుల శాఖ ఈ ఫ్యాక్టరీకి ఆ ముడిపదార్థ సరఫరా 5 సంవత్సరాల వరకూ సరఫరా చేయరాదని, ఆ కంపెనీని బ్లాకులిస్టులో ఉంచింది. ఆ ఫ్యాక్టరీని కడపనుంచి మద్రాసుకు తరలించడానికి అనుమతించబడిందనీ, ఇంకా సి.బి.ఐ. విచారణ జరుగుతూనే ఉందనీ మంత్రి చెప్పారు.

విచారణ పూర్తి అయిన తర్వాత ఆ ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోబడగలవని మంత్రి సమాధాన మిచ్చారు.

పలువురు సభ్యుల సూటి ప్రశ్న

ఒకవైపు ముడిపదార్థం దుర్వినియోగం జరిగిందంటూ సి. బి. ఐ. విచారణ జరుగుతూనే ఉందని చెప్తుతూ ఈ ఫ్యాక్టరీని మద్రాసుకు తరలించటానికి అనుమతి ఎందుకు ఇచ్చారని పలువురు సభ్యులు సూటిగా ప్రశ్నించి మంత్రిని నిగ్గదీశారు. అధికార్లపై ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోదు?" అని మంత్రిని నిలదీసి అడిగారు.

సి. బి. ఐ. విచారణ ఇంకా జరుగుతూనే వుందని సాకు చెప్పి, విచారణ అయిన తర్వాత సభ్యులకు అన్ని వివరాలను తెలియజేస్తామని మంత్రి తప్పించుకున్నారు.

1967లో ఈ కంపెనీ రిజిష్టర్ అయింది. అదే సంవత్సరం యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి లైసెన్సు ఇవ్వవలసిందిగా జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్‌ను కంపెనీకోరింది. యంత్రాలురాకుండానే కడపలో అసలు ఫ్యాక్టరీ అనేది లేకుండానే ముడిపదార్థం అదృశ్యం అయింది. విచారణలో తెలిసిన పిదప ఈ ఫ్యాక్టరీని బ్లాక్ లిస్టులో చేర్చి ముడిపదార్థం సరఫరా చెయ్యటాన్ని 1970-71 నుండి 75-76 వరకూ నిలిపివేయవలసిందిగా ఎగుమతులు దిగుమతుల శాఖ ఆదేశం చిందని మంత్రి సమాధానం చెప్పారు.

1969 లో యంత్రాలు మద్రాసు ఓడరేవుకు వచ్చాయనీ, అదే సంవత్సరం కడపనుంచీ ఈ ఫ్యాక్టరీని మద్రాసుకు తరలించటానికి అనుమతించవలసిందిగా దరఖాస్తు పెట్టుకున్నారని మంత్రి అన్నారు. అయితే, రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌వద్ద దాదాపు 60 వేల రూపాయల అప్పు ఈ కంపెనీపేర తీసుకోవటం చేత చెల్లించవలసి అడిగామనీ, అప్పులు చెల్లించిన తర్వాత, ఫ్యాక్టరీని తరలించటానికి అనుమతించామని అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

ప్రతిపక్షంపై మంత్రి విసుర్లు

ఇటువంటి నేరాలను చాలావరకు ప్రభుత్వ పక్షంవారిపై రావటం సహజం. అప్పుడు ప్రతిపక్షంవారు హౌస్ కమిటీని వేయాల్సిందిగా కోరితే ప్రభుత్వ పక్షం నిరాకరిస్తూ వస్తూందనీ. అయితే, ఇప్పుడు ప్రతిపక్ష సభ్యునికి పైన వచ్చిన ఈ ఆరోపణలపై విచారణ జరపటానికి ఒక హౌస్ కమిటీని వేయవలసిందిగా అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు డిమాండ్ చేశారు. అని మంత్రి అనవాయితీ తప్పిన విషయాన్ని ప్రస్తావించారు.

అయితే, సి. బి. ఐ. విచారణ జరుగుతున్న దృష్ట్యా హౌస్ కమిటీ అవసరంలేదని మంత్రి శ్రీ వెంకన్న సమాధానం చెప్పారు.

రత్నసభాపతి సమాధానం

శ్రీ రత్నసభాపతి మాట్లాడుతూ 1963 లో దరఖాస్తు పెట్టుకున్నాననీ, అప్పుడు తాను శాసనసభ్యుడను గాననీ, అప్పుడు యంత్రాల ఖరీదు 2 లక్షల 70 వేల రూపాయలనీ అంచనా వేయబడిందని అన్నారు. ఆటు తర్వాత రూపాయి విలువ తగ్గింపు వల్ల యంత్రాల ఖరీదు 7 లక్షలపైచిలుకు పెరిగింది. అప్పుడు పరిశ్రమలమంత్రిగా ఉన్న శ్రీ గురుమూర్తితో సంప్రదించాను. ఎవరైనా భాగస్వాములు వస్తే వీలవుతుందని తాను తెలిపానని అన్నారు. అప్పుడు ఎవరూ చేరటానికి ముందుకు రాలేదు. ఆ తర్వాత ఇటువంటిదే ఒక పరిశ్రమ మద్రాసులో ఉందని తెలిసి అక్కడికి వెళ్ళి వారితో సంప్రదించగా వారు భాగస్వాములు కావటానికి సిద్ధమయ్యారు. అయితే, మద్రాసుకు కంపెనీని తరలించమని కోరగా లఘు పరిశ్రమల అభివృద్ధి మండలి వద్ద అప్పుగా తీసుకున్న 43 వేల రూపాయలు వడ్డీతోసహా చెల్లించి మద్రాసుకు తరలించాను. 1968 నుంచి మద్రాసులో ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తూంది.

ఇంతవరకూ ఎవరూ ఎలాంటి విచారణ జరపలేదని ఆయన అన్నారు. తనను 1968 నుంచి నేటివరకూ ఎవ్వరూ ఏమీ అడగలేదని ఇప్పటికైనా తాను విచారణకు సిద్ధంగా ఉన్నానని శ్రీ రత్నసభాపతి అన్నారు.

ఒక హౌస్ కమిటీనివేసి విచారణ జరిపించి తాను దోషిగా తేలితే తన శాసనసభ్యత్వానికి రాజీనామా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని శ్రీ రత్నసభాపతి ప్రకటించారు.

మరో ప్రశ్నకు సమాధానంగా కడపలో ఆంధ్ర ఇండస్ట్రీస్ వారు స్టెయిన్ లెస్ స్టీలు ఉత్పత్తి చేస్తామని తీసుకున్న ముడి పదార్థం దుర్వినియోగం చేయబడిందని డిపార్టుమెంటు విచారణలో తేలిందనీ ఆ తర్వాత సరఫరా ఆపవలసిందిగా ఎగుమతి దిగుమతుల శాఖను ఆదేశించామని మంత్రి చెప్పారు.

ఆదేశం అమలుజరిగిందో లేదో పట్టించుకోని స్థితి

అయితే శాశ్వతంగా సరఫరా ఆపివేసిందీ లేనిదీ తనవద్ద సమాచారం లేదని మరో అనుబంధ ప్రశ్నకు సమాధానంగా మంత్రిచెప్పారు.

స్టెయిన్‌లెస్ స్టీల్ వ్యవహారాలపై దర్యాప్తు కమిటీకి డిమాండ్

స్టెయిన్‌లెస్ స్టీలుకు సంబంధించిన పరిశ్రమలలో చాలా [illegible] జరుగుతున్నాయని వాటన్నిటిపై సమగ్రమైన విచారణ జరపటానికి ఒక హౌస్ కమిటీని నియమించవలసిందిగా పలువురు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

అయితే మంత్రి యిందుకు సమ్మతించలేదు.

రామన్న పేట పేదలపై మార్క్సిస్టుల దౌర్జన్యాలు

శాసనసభలో శ్రీ రజబ్ అలీ విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 9

ఖమ్మం తాలూకా రామన్న పేటగ్రామంలో పేద రైతాంగం, వ్యవసాయ కార్మికులు పుమ్మడి మార్క్సిస్టు పార్టీలో అత్యధిక సభ్యులు కమ్యూనిస్టు కమిటీ వెనుక సమీకృతం కావటంతో కన్నుకుట్టి, ఆ గ్రామంలో మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ వెంకటనారాయణ అనే భూస్వామి పెత్తందారీ పద్ధతులతో వ్యవహరిస్తూ పేద ప్రజలపై దౌర్జన్యాలు సాగిస్తున్నారని నేడుశాసనసభలో వాయిదా తీర్మానాన్ని అనుమతించ వలసిందిగా కోరుతూ కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ మహమ్మద్ రజబ్ అలీ అన్నారు.

రామన్న పేట గ్రామ సంఘటనపై మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ ఆర్. సత్యనారాయణరాజు, యస్. రాఘవరెడ్డి, ఇండిపెండెంటు సభ్యులు శ్రీ సి. వి. కె. రావు. ఒక వాయిదాతీర్మానాన్ని కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ రజబ్‌అలీ మరో వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

రెండు తీర్మానాలు ఒకే అంశానికి చెందినవని కాబట్టి, సమాధానం ఒకటే కాబట్టి రెండింటికి కలిపి సమాధానం చెప్తానని హోంమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు.

మొదటివాయిదా తీర్మానంపై మాట్లాడుతూ మార్క్సిస్టు నాయకులు శ్రీ ఆర్. సత్యనారాయణరాజు, ఖమ్మం తాలూకా రామన్న పేటలో పోలీసులు స్థానిక భూస్వాములకు మద్దతునిస్తూ మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలపై దమనకాండ సాగిస్తున్నారని, మార్క్సిస్టుపార్టీ సభ్యుల ఇండ్లపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు పోలీసుల మద్దతువున్నదని అన్నారు.

గత రెండున్నర సంవత్సరాలలో దాదాపు 8 రాజకీయ హత్యలు జరిగాయని, వీటిపై విచారణ జరిపించాలని ఆయన కోరారు. శ్రీ సత్యనారాయణ, ప్రభాకరరావుల నాయకత్వాన మార్క్సిస్టు సభ్యులపై దాడి జరిగిందని, లైసెన్సు లేని రివాల్వర్‌తో కాల్పులు జరిపారని, వారిని అరెస్టు చేయకుండా వదిలిపెట్టి, మార్క్సిస్టు పార్టీ వారిని అరెస్టుచేశారని శ్రీ సత్యనారాయణరాజు అన్నారు.

అన్ని పక్షాలకు చెందిన సభ్యులతో ఒక కమిటీనివేసి విచారణ జరిపించాల్సిందిగా శ్రీ రాజు కోరారు.

శ్రీ సి.వి.కె. రావు మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీని ఒంటరినిచేసి హత్యాకాండ జరపటం మంచిదికాదని అన్నారు

మరో వాయిదా తీర్మానానికి నోటీసు యిచ్చిన శ్రీ రజబ్ అలీ మాట్లాడటానికి లేవగా అందుకు వీలులేదని, రెండూ కలిపేందుకు వీలులేదని మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీరాఘవరెడ్డి, సత్యనారాయణరాజు అభ్యంతరం లేవదీశారు. శ్రీ రజబ్‌అలీకి అవకాశమిస్తే మళ్ళీ తమకు అవకాశమివ్వాలని వారు పట్టుబట్టారు. అధ్యక్ష స్థానంలోనున్న డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ యీ అభ్యంతరాన్ని త్రోసిపుచ్చుతూ, ఇదే ఘటనపై శ్రీ రజబ్ అలీకూడా ఒక వాయిదా తీర్మానాన్ని యిచ్చారని రెండింటికీ సమాధానం చెప్పవలసిన హోంమంత్రి రెండింటికి కలిపి సమాధానం చెప్తామన్నారని, అందుచేత రెండు వాయిదా తీర్మానాలపై సభ్యులు మాట్లాడిన తరువాత సమాధానం యివ్వవలసిందిగా స్పీకర్ సూచించారని పేర్కొన్నారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ యిలా అన్నారు.

ఖమ్మం తాలూకా రామన్నపేట గ్రామం నా నియోజకవర్గంలో వుంది ఖమ్మం తాలూకాలో జరిగే అనేక రాజకీయ హత్యలను గురించి తాను యిదే శాసనసభలో పలుపర్యాయాలు పేర్కొన్నాను. నా నియోజకవర్గంలో 9 హత్యలు జరిగాయి.

రామన్న పేట గ్రామం గత అనేకసంవత్సరాలుగా కమ్యూనిస్టు ఉద్యమానికి పెట్టని కోట. ఈ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ పేరుకు కూడాలేదు, కొన్ని అసాధారణ పరిస్థితుల వల్ల నేను, మొత్తం తాలూకా కమిటీ కూడా మార్క్సిస్టుపార్టీ నుండి రాజీనామా చేసి ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఏర్పాటుచేసుకున్నాము.

రామన్న పేట గ్రామం నుండి మొదలుకొని మైరా వరకు ఎక్కడా ఒక్క కాంగ్రెస్ నాయకుడు కన్పించడు. ఇదంతా కమ్యూనిస్టులకు ప్రధాన కేంద్రం. బలమైన కేంద్రం. గత 20 సంవత్సరాలుగా రామన్నపేటలో ఏ సంస్థలకైనా ఎన్నికలు జరిగితే అందులో ఏకగ్రీవంగా మా పార్టీకి చెందిన వారే ఎన్నికవుతూవస్తారు.

మేము మార్క్సిస్టు పార్టీనుండి రాజీనామా చేసి ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు కమిటీని ఏర్పాటు చేసుకున్న తరువాత రామన్న పేట గ్రామంలోని పేదలు, వ్యవసాయ కార్మికులు పార్టీలో అత్యధిక మెజారిటీ సభ్యులు కమ్యూనిస్టు కమిటీ వెనుక సమీకృతం కాసాగారు.

పేద ప్రజానీకాన్ని మా కమిటీ వెనుక సమీకృతం కాకుండా చూడాలనేవుద్దేశ్యంతో, ఆ గ్రామంలోని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ వెంకటనారాయణ అనే పెద్ద భూస్వామి స్థానిక ప్రజలను బెదిరిస్తూ, దౌర్జన్యాలను సాగిస్తున్నాడు. ఈ మార్క్సిస్టు నాయకుడు 3 వందల ఎకరాలు కలిగిన భూస్వామి.

ఈ నెల 3 వ తేదీన ఈ భూస్వామి నాయకత్వాన 30, 40 మంది గూండాలు మా పార్టీకి చెందినవారి ఇండ్లపై రాళ్ళు రువ్వటం, ఇండ్లలో ప్రవేశించి దౌర్జన్యాలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా యిరుపక్షాలకు చెందిన వారిని 25 మందిని అరెస్టు చేసి ఖమ్మం తీసుకవెళ్ళి. ఇరుపక్షాల వారితో బాండ్లు వ్రాయించుకొని వదలి వేశారు.

నాల్గవ తేదీన పోలీసులు వదలగానే తమ ఇండ్లకు తిరిగివచ్చే సందర్భంలో మార్క్సిస్టుపార్టీకి జై- అని నినాదాలుచేస్తూ, కేకలు, పెడబొబ్బలతో గ్రామ వీధులలో తిరుగుతూ శ్రీ [illegible] అనే పెద్దను చితక బాదారు. శ్రీ లను కొట్టరానిచోట్ల కొట్టారు, కొందరిని మార్క్సిస్టు భూస్వామి శ్రీ జోడెక్ష వెంకటనారాయణ ఇంటలో నిర్బంధించి చిత్రహింస చేశారు.

షేక్ బాకరు సాహెబు తలపగిలింది. సన్నూ సాహెబు శరీరమంతా వాతలు. ఇలా దాదాపు 30 మందికిపైగా మా కమిటీలో సభ్యులకు దెబ్బలు తగిలాయి.

అంతటితో ఆగక అహ్మద్‌జాని ఇంట్లో ప్రవేశించి ట్రాక్టర్‌ను పగులగొట్టారు. శ్రీ జోడెక్ష సత్యనారాయణ కుటుంబానికి చెందిన వారిని కూడా చిత్రహింసలు చేశారు.

ఇక్కడ శాంతి భద్రతలు లోపించాయి పోలీసులు మార్క్సిస్టుపార్టీ వారిని వదలిపెడుతున్నారు. వారేమో స్వైర విహారం చేస్తున్నారు.

ఈ ఘటనలపై సమగ్రవిచారణ జరిపేందుకుగాను అన్ని పార్టీల కూడిన సభ్యులతో ఒక కమిటీని నియమించాలని శ్రీ రజబ్ అలీ కోరారు.

హోం మంత్రి శ్రీ వెంగళరావు సమాధానం చెప్తూ, రామన్న పేటలో ఘటనతో కాంగ్రెసు వారికి ఎలాంటి సంబంధం లేదని రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, ఇరువురు పిటీషన్లు పెట్టారని, పోలీసులు కేసు నమోదు చేశారని, కేసు విచారణలో వున్నదని అన్నారు. మార్క్సిస్టులు వారితో వారు కొట్లాడుకుంటున్నారని, కాంగ్రెసు వారికేమి సంబంధం లేదని శ్రీ వెంగళరావు చెప్పారు.

శ్రీ రజబ్ అలీ ఉపన్యాసం మంత్రి శ్రీ వెంగళరావు చెప్పుతున్నట్లు చెప్పారని మార్క్సిస్టు సభ్యులు శ్రీ రాఘవరెడ్డి అనగా, శ్రీ శీలం సిద్దారెడ్డి ఆజ్ఞానుసారం మీరు మాట్లాడారా? అని శ్రీ రజబ్ అలీ ప్రశ్నించారు

మూడు వందల ఎకరాల భూమి కలిగిన భూస్వాములు మార్క్సిస్టు పార్టీలో యింకా ఎందరున్నారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అడిగారు.

మీ ఉభయుల భేదాలు ఇక్కడే ఎందుకు చర్చించుకుంటారని అధ్యక్ష స్థానంలోవున్న డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ అనటంతో ఈ వాగ్వివాదం కొంత తగ్గింది.

జోహార్లు

(1వ పేజీ తరువాయి)

వావిలాల (ఇం), ఆర్. మహానంద (ఇం) ముసుస్వామి మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చర్చలో పాల్గొన్నారు.

శాసనమండలి

హైదరాబాదు, సెప్టెంబరు 8

ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు శతజయంతి సందర్భంగా ఆయన స్మృతికి నేడు శాసనమండలి ఏకగ్రీవంగా జోహార్లర్పించింది. తీర్మానాన్ని సభా నాయకుడు శ్రీ తోట రామస్వామి ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు పంతులుగారు ప్రత్యేక కోవకు చెందినవారన్నారు. రాజకీయ సిద్ధాంతాలు వేరైనా పంతులుగారికి ధైర్య ప్రదర్శన, దృఢాభిప్రాయాలు, అందరికీ ఆమోదయోగ్యమైనవని శ్రీ వై. వి. కృష్ణారావు అన్నారు.

పంతులుగారు రాజకీయాల్లో కొత్త వరవడి పెట్టారు. ఆయనకు ఆనాటికీ ఏనాటికీ ఒక విశిష్టమైన స్థానం ఉంది. నిస్వార్థచింతనతో తన యావదాస్తిని త్యాగం చేశారు. ప్రతిఫలాన్నాశించలేదు. 1924 సంవత్సరంలో తన యావదాస్తిని త్యాగం చేశారు.

1929 సంవత్సరంలో వచ్చిన "సైమన్ కమిషన్ గోబాక్" ఉద్యమంలో శ్రీ ప్రకాశం చూపిన ధైర్యం ఆనాటి యువతరంలో ఉద్రేకాన్ని కలిగించింది నాటి మద్రాసులోనే గొప్ప సంచలనాన్ని రేకెత్తించింది. ఆంధ్రకేసరితో తనకున్న సన్నిహిత పరిచయాన్ని 1955లో రాయలసీమలో విలయతాండవం చేసిన క్షామం దృష్ట్యా క్షామనివారణ కమిటీలో తాను కార్యదర్శిగావుండి పంతులుగారి అధ్యక్షతన ఉన్నప్పటి అనుభవాన్ని శ్రీ రావు నెమరువేసుకున్నారు.

తర్వాత కాంగ్రెస్ సభ్యులు శ్రీ నిడమర్తి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పంతులుగారి శత జయంత్యుత్సవ సందర్భంగా సన్నకారు రైతులపై రివెన్యూను తీసివేయాలని కోరారు.

మరి కొంతమంది సభ్యులు పంతులుగారితో తమ ప్రత్యక్ష పరిచయాన్ని, అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్నారు.

జనసంఘ్ సభ్యులు జూపూడి యజ్ఞనారాయణ, స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీ పి. రాజగోపాలనాయుడు, తదితరులు ప్రసంగించారు.

ఢాకా వద్ద స్టీమర్‌పై గెరిల్లాల దాడి

కరాచీ, సెప్టెంబరు 8

గత వారం ఢాకా-ఖుల్నాల మధ్య గెరిల్లా దళాలు ఒక స్టీమర్‌పై దాడిచేసి అయిదుగురిని గాయపరచారని నిన్న సాయంత్రం యిక్కడ 'స్టార్' పత్రిక వెల్లడించింది.

ఎర్రజెండా యాత్రకార్యక్రమం

విజయవాడ, సెప్టెంబరు 9

ఎర్రజెండా యాత్ర కార్యక్రమం యీ క్రిందివిధంగా వుంది:

12 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు గుంటూరులో యువజన కార్యకర్తలు సైకిళ్ళ పూరేగింపు జరుపుతారు.

భోజనానంతరం 12 గంటలకు గుంటూరు నుంచి ఎరజెండా జైత్రయాత్రను ఎడ్లపాడులో నర్సరావుపేట తాలూకా యువజన కార్యకర్తలు స్వీకరిస్తారు. గణపవరం, వేలూరు, మాదిరొండవారిపాలెం నుండి చిలకలూరిపేటకు చేరి సైకిళ్ళ పూరేగింపు, బహిరంగసభ జరుగుతాయి.

13 వ తేదీన గుంటూరుజిల్లా యువజన నాయకుల వద్దనుంచి ఉదయం 8 గంటలకు మార్టూరువద్ద ఒంగోలుజిల్లా యువజన నాయకులు స్వీకరిస్తారు.

కొచ్చిన్ మహాసభకు నెల్లూరు జిల్లా నుండి ప్రత్యేకంగా బస్సు

నెల్లూరు, సెప్టెంబరు 9

కేరళ రాష్ట్రంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 9 వ మహాసభ సందర్భంలో అక్టోబరు 10 వ తేదీ జరుగు పెద్ద ప్రదర్శన బహిరంగసభలకు హాజరవుటకు నెల్లూరు పట్టణం నుండి బస్సు ఏర్పాటు చేయబడింది.

ఈ సందర్భంలో మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రాలలోని ముఖ్యమైనపట్టణాలు చూడవచ్చును. మొత్తం 12 రోజుల కార్యక్రమం వుంటుంది.

బస్సులో రానుపోను ఛార్జి రు. 60; మిగతా ఖర్చులు ఎవరికివారే భరించుకోవలెను. ఈ బస్సులో వెళ్ళదలచినవారు ఈ నెల 25 వ తేదీ లోపల రు 30 అడ్వాన్సు యిచ్చి సీటు రిజర్వు చేసుకోవలెనని నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి ఒక ప్రకటనలో తెలిపింది.

వివరాలకు. శ్రీ యం. రామచంద్రయ్య, కార్యదర్శి, పట్టణ కమ్యూనిస్టుసమితి, నెల్లూరు చిరునామాకు రాయవలెను.

నక్సలైట్లలో విభేదాలు

విశాఖపట్టణం, సెప్టెంబరు 8

పార్వతీపురం కుట్ర కేసు సందర్భంగా విశాఖపట్టణం స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో నెల్లూరు జిల్లాకు చెందిన నక్సలైట్ నాయకుడు శ్రీ ఇంతా రమణారెడ్డి చేసిన ప్రకటననుబట్టి నక్సలైట్లలో విభేదాలు తలెత్తాయని తెలుస్తున్నది.

చారుమజుందార్ నాయకత్వాన ఉన్న తమ పార్టీని ఇటీవల కొందరు నయా రివిజనిస్టులు విమర్శిస్తున్నారని, తమ పార్టీ ఉగ్రవాద, అవకాశవాదాలను అవలంబిస్తున్నట్లు వారు విమర్శిస్తున్నారని శ్రీ రమణారెడ్డి ప్రకటించారు. సత్యనారాయణసింగ్, చౌదరి తేజేశ్వరరావు, మొదలైన నక్సలైట్ నాయకులను ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో విప్లవం చేయాలన్న నినాదాన్ని మావో బలపరచడం లేదంటూ పై నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. నక్సల్‌బరీలోనూ, శ్రీకాకుళంలోనూ మావో భావాలకు అనుగుణంగానే సాయుధవిప్లవాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.

చారు మజుందార్, వెంపటాపు సత్యం నాయకత్వంపై బురద జల్లడానికి ఆ నయా రివిజనిస్టులు తప్పుడు మార్గాన్ని అవలంబిస్తున్నారని, పైగా శిక్షలనుంచి తప్పించుకొనడానికి కూడా వారలా ప్రవర్తిస్తున్నారని నెల్లూరుజిల్లా నక్సలైట్ నాయకుడు శ్రీ రమణారెడ్డి అన్నారు.

ఆయన నాగిరెడ్డి గ్రూపునుకూడా విమర్శించారు.

తాముచేసే విప్లవ చర్యలను నాగిరెడ్డి గ్రూపు, తేజేశ్వరరావు-మామిడి అప్పలసూరి గ్రూపు-రెండు గ్రూపులుకూడా ఖండిస్తున్నాయని ఆయన అన్నారు. విప్లవం ప్రారంభించడానికి ముందు ఆర్థిక సమస్యలపై ప్రజలను సమీకరించాలని ఆ రెండు గ్రూపులు వాదిస్తున్నాయని ఆయనచెప్పారు.

8 శాతం కనీస బోనస్‌పై ఆర్డినెన్స్‌కు డిమాండ్

ఏ. ఐ. టి. యు. సి, ఐ. ఎన్. టి. యు. సి, హెచ్. ఎం. ఎస్, అగ్రనాయకుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలోని అన్ని పరిశ్రమలలోను, సంస్థలలోను పని చేసే కార్మికులందరికీ 8 శాతం కనీస బోనస్ యివ్వటాన్ని అమలుపరుస్తూ తక్షణం ఆర్డినెన్సు జారీ చేయాలని ఏ ఐ. టి యు. సి., ఐ. యన్. టి. యు సి, హెచ్. ఎం. ఎస్. కేంద్ర కార్మిక సంఘాల అగ్ర నాయకత్వం నేడు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేసింది.

ఏ. ఐ. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే, ఐ. ఎన్. టి యు సి. అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు జి రామానుజం, వి. వి. ద్రావిడ్, హెచ్ ఎం. ఎస్. అగ్ర నాయకులు శ్రీయుతులు శాంతిపటేల్, మహేష్ దేశాయ్‌లు సమావేశంలో పాల్గొన్నారు. వీరు అనేక కార్మిక సమస్యలను గురించి చర్చించారు. తిరిగి తరువాత యీ నెలలో మద్రాసులో సమావేశం జరపాలని నిర్ణయించారు.

పరిశ్రమలో ఒకే యూనియన్ ప్రతిపాదనపై చర్చలు

ఒకే పరిశ్రమలో గుర్తించబడిన ఒకే ఒక్క కార్మిక సంఘం ఉండాలనే విషయంపై నేటి సమావేశంలో చర్చలు జరిగాయి. తిరిగి మద్రాసు సమావేశంలో చర్చలు జరపాలని అంగీకరించారు.

ఈ ప్రతిపాదనను తాము హర్షిస్తున్నామని ఏ. ఐ టి. యు సి. నాయకులు ఉద్ఘాటించారు. ఐ. ఎన్. టి. యు సి. చేసిన సూచనను పరిశీలిస్తామని తెలిపారు.

అయితే ఒక పరిశ్రమలో ఏ యూనియన్ ప్రాతినిధ్యం వహించాలి అనే విషయంలో సభ్యత్వ పరిశీలనకు సంబంధించిన విషయంలో మాత్రం ఐ. యన్. టి. యు. సి. సూచనను అంగీకరించటం లేదని ఏ. ఐ. టి. యు. సి. నాయకులు తెలిపారు.

నేటి సమావేశానంతరం ఒక సంయుక్త ప్రకటన వెలువడింది. వచ్చే సమావేశంలో చర్చలకు తుదిరూపు నివ్వాలని అంగీకరించబడిందని సంయుక్తప్రకటన తెలిపింది.

ఇటీవల జరిగిన కార్మిక మంత్రుల మహాసభ అభిప్రాయాలను కూడా సమావేశం చర్చించింది.

రాష్ట్ర కార్మిక మండలి మహాసభ సూచన మేరకు బోనసును 4 శాతంనుండి 8 శాతంకు పెంచాలన్న ప్రతిపాదనను సమావేశం హర్షించింది.

అన్ని ప్రైవేటు ప్రభుత్వరంగ పరిశ్రమలలోను అందరు కార్మికులకు కనీసబోనస్ 8 శాతం అమలుపరుస్తూ తక్షణం ఆర్డినెన్సును జారీచేయాలని సమావేశం డిమాండ్ చేసింది. సాధారణంగా దసరా, దీపావళి ఉత్సవాల సందర్భంలోనే బోనస్ చెల్లించబడుతుంది. కాబట్టి ఆ పండుగలు దగ్గరపడుతున్నందువల్ల వెంటనే ఆర్డినెన్సును జారీచేయాలని సంయుక్త ప్రకటన డిమాండ్ చేసింది.

కేంద్ర గ్రాట్యూటీ పథకాన్ని అమలుపరుస్తూ మరొక ఆర్డినెన్సునుగూడా చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

ప్రావిడెంటు ఫండ్ కంట్రిబ్యూషన్‌లను 6.25 శాతం, 8 శాతంనుండి 10 శాతంకు పెంచాలనికూడా కార్మిక మంత్రులు సూచించినందువల్ల ఆవిధంగాకూడా ఆర్డినెన్సు జారీచేయాలని సమావేశండిమాండ్ చేసింది.

ఫ్యాక్టరీలు ఇతర సంస్థలు మూసివేత వల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి కూడా సమావేశం చర్చించింది. నిరుద్యోగ సమస్య యింకా మరింతగా అధ్వాన్నం కాకుండా కేంద్రం కొన్ని తక్షణ చర్యలు చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది.

శ్రీ మహేంద్ర

(1వ పేజీ తరువాయి)

తీసుకున్నారని శ్రీ మహేంద్ర సూటిగా ప్రశ్నించారు.

వసతి గృహాల నిర్వహణపై విమర్శ

చర్చలో పాల్గొన్న సభ్యులందరూ వసతి గృహాల నిర్వహణ పద్ధతులను తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రం మొత్తం మీద వసతిగృహాల నిర్వహణను ప్రభుత్వమే చేపట్టాలని సభ్యులంతా డిమాండ్ చేశారు.

శ్రీ మహేంద్ర తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 1968 లో అనాటి సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ సుబ్బయ్య పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటించి, బినామీ వసతి గృహాలకు ప్రభుత్వం యిచ్చే గ్రాంటును నిలుపుదల చేశారని కాని శ్రీ పెదుమాళ్ళు మంత్రి పదవిలోకి వచ్చిన 6 మాసాల వ్యవధిలో, డైరెక్టర్ నిలుపుదల చేసిన గ్రాంట్లు నన్నింటిని విడుదల చేశారని అన్నారు. ఇదే కాలంలో మంత్రి రు. 60 వేలు ఆస్తిని సంపాదించారని, ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలు తమవద్ద వున్నాయని, విచారణ జరిపించినట్లయితే తాను రుజువు చేయగలనని సవాల్ చేశారు.

పోడూరు పంచాయితీ సమితి ప్రాంతంలోని లోపభూయిష్టమైన బినామీ వసతి గృహాలకు గ్రాంట్లు నిలుపుదలచేయాలని సమితి కోరడం జరిగింది. కాని మంత్రి పెదుమాళ్ళు జోక్యంచేసుకొని, జిల్లా పరిషత్ ద్వారా వసతి గృహాలకు గ్రాంట్లను యిప్పించటం జరిగిందని తెలియజేశారు.

మంత్రి తండ్రి శ్రీ దాసరి నరసింహం ప్రచురించారని చెప్పబడే కరపత్రాన్ని గురించి ప్రస్తావిస్తూ మంత్రి కుమారుడు, నెలసరి వంద రూపాయల ఉద్యోగంలో వుంటూ, ప్రింటింగ్ ప్రెస్సును, ఒక కారును ఎలా సంపాదించగలిగాడని శ్రీ మహేంద్ర ప్రశ్నించారు.

శ్రీ దాసరి నరసింహం తన పత్రంలో చేసిన ఆరోపణల తీవ్రత దృష్ట్యా మంత్రి శ్రీ పెదుమాళ్ళుపై బహిరంగ విచారణను జరుపాలని, మంత్రివర్గంలో ఎవరిపై అవినీతి ఆరోపణలు వచ్చినా, వారందరిపై కూడా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇండిపెండెంటు సభ్యులు శ్రీ కె. రోశయ్య చర్చలో పాల్గొంటూ సాంఘిక పరిశ్రమ శాఖ నిర్వహిస్తున్న వసతిగృహాలు, ప్రయివేటు యాజమాన్యంలోని వాణిజ్య సంస్థలుగా రూపొందాయని అన్నారు. వసతి గృహాల మేనేజర్లు వాటిని తమ స్వంత ఆస్తులుగా రూపొందించుకున్నారని అన్నారు,

ప్రయివేటు యాజమాన్యంలోవసతిగృహాల నిర్మాణానికి ప్రభుత్వం రుణాలను నిలుపుదల చేయాలని మార్క్సిస్టు సభ్యులు శ్రీ జి. బాపనయ్య కోరారు.

చర్చకు మంత్రి రేపు సమాధానమిస్తారు.

నిక్సన్ ద్వంద్వ స్వరాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 9

అమెరికా ప్రజలను మోసగించేందుకు నిక్సన్ చెప్పే కల్లబొల్లి కబుర్ల నిజ స్వరూపం. ఆయన చేసిన ప్రకటనలే రుజువు చేస్తున్నాయి.

1971 ఫిబ్రవరి 1 వ తేదీన అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఇలా ప్రకటించాడు:

"1969-70 సంవత్సరాలలో మనం చేపట్టిన విధానాల-విపరీతంగా పెరిగిపోతున్న ద్రవ్యోల్బణను అరికట్టడమే కాక, ద్రవ్యోల్బణ పరిమాణాన్ని తగ్గించి. పడిపోతున్న ఉత్పత్తులను కూడా అధికం చేస్తాయి"

1971 ఆగస్టు 15 న ఆయనే తిరిగి యిలా ప్రకటించాడు.

"ద్రవ్యోల్బణం ప్రతి అమెరికన్ పొదుపుని దోచుకుంటున్నది. పదవీ విరమణ చేసి పరిమిత ఆదాయాలపై బతుకుతున్న 2 కోట్ల ఉద్యోగులపై ద్రవ్యోల్బణ పరిస్థితి తీవ్రంగా దెబ్బ తీసింది"

1971 ఆగస్టు 4 న అధ్యక్షుడు నిక్సన్ ఇలా అన్నాడు.

"వేతనాలు, ధరలపై శాశ్వతంగా విధించిన కంట్రోల్ మూలంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ ఊపిరాడని దుస్థితిలో వున్నది. గొప్ప ఆర్థిక శక్తిగల అమెరికాకు అది దావుదెబ్బగా పరిణమిస్తుందని నేను భావిస్తున్నాను."

1971 ఆగస్టు 15న ఆయన తిరిగి ఇలా ప్రకటించాడు.

"నేటిరోజు అమెరికాదేశమంతటా 90 రోజుల పాటు అన్ని ధరలపైనా, వేతనాలపైనా స్తంభన విధిస్తూ ఉత్తరువు చేస్తున్నాను."



మహాసభలో ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి

సాగర్‌ప్రాజెక్టు రెండవ దశ ప్రారంభించాలి

ఒంగోలుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 9

సాగర్ ప్రాజెక్టు రెండవదశ వెంటనే ప్రారంభించి, ఒంగోలుజిల్లాలో కాలువలు త్రవ్వించి వ్యవసాయానికి నీరు సరఫరా చేయాలని శాశ్వతకరువు నివారణకు ఇది అవసరమని ఒంగోలుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఒంగోలుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ అద్దంకి తాలూకా దైవాల రావూరులో సెప్టెంబరు 3, 4, 5 తేదీలలో జరిగింది.

మేదరమెట్ల సెంటరుకు 2 మైళ్ళ దూరంలో వున్న దైవాలరావూరు గ్రామానికి మార్గం తెలియజేస్తూ మేదరమెట్లలో ఎర్రతోరణాల అలంకరణ, స్వాగతంబోర్డులు అమర్చారు. దైవాల రావూరు గ్రామంలో కూడా చక్కగా అలంకరణ చేయబడింది.

ఇటీవల మృతి చెందిన పాటిబండ్ల రంగనాయకులు పేర మహాసభప్రాంగణంలో ఒక ద్వారం నెలకొల్పబడింది.

3 వ తేదీ సాయంత్రం 3 గంటలకు మహాసభ ప్రారంభమైంది. శ్రీ తుపాకుల బసవయ్య మహాసభ ప్రారంభంలో ఎర్రజెండా ఎగురవేశారు. శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు, శ్రీ దాసరి కోటిలింగం అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. జిల్లా కార్యవర్గంలోని మిగిలిన సభ్యులందరూ సారథ్య సంఘంగా వ్యవహరించారు.

గత మహాసభనుండి యిప్పటి వరకు మృతి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకులకు మహాసభ శ్రద్ధాంజలి ఘటించింది.

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ సుదీర్ఘంగా, నాలుగు గంటలపాటు జాతీయ అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులపై రిపోర్టు ఇచ్చారు. మరుసటిరోజు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీనాయకులు శ్రీగుజ్జుల ఎల్లమందారెడ్డి నిర్మాణ రిపోర్టు యిచ్చారు.

జిల్లా ఏర్పడిన 17 నెలలకాలంలో జరిగిన పార్టీ కార్యకలాపాల రిపోర్టును శ్రీ పెదవల్లి శ్రీ రాములు మహాసభలో ప్రవేశ పెట్టారు.

రాజకీయ రిపోర్టు నిర్మాణ రిపోర్టు జిల్లాపార్టీ కార్యకలాపాల రిపోర్టులపైన మహాసభలో చర్చలు జరిగాయి. మొత్తం 30 మంది చర్చలలో పాల్గొన్నారు. చర్చల అనంతరం కార్యకలాపాల రిపోర్టును ఏకగ్రీవంగా ఆమోదించారు.

అర్హతల సంఘం రిపోర్టును ఆ తర్వాత మహాసభలో ప్రవేశ పెట్టారు. ప్రతినిధులలో ఎక్కువమంది పేద, మధ్య తరగతులనుండి వచ్చినవారే. కాగా యువకులు కూడా ఎక్కువమంది వున్నారు.

తీర్మానాలు

బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించాలనీ, నాగభూషణం పట్నాయక్ ఉరిశిక్ష రద్దు చేయాలనీ, సాగర్ ఆయకట్టుకింద బంజరు పంపకంపై వున్న నిషేధం తొలగించాలనీ, యీ బంజరు పేదలకు శాశ్వతంగా పట్టాలకు యివ్వాలనీ, గ్రామ గ్రామాన చౌక డిపోలు నెలకొల్పాలని మహాసభ తీర్మానాలు చేసింది.

జిల్లా సమితి ఎన్నిక

41 మందితో జిల్లా సమితి ఏకగ్రీవంగా ఎన్నికైనది. రాష్ట్ర పార్టీ మహాసభకు జిల్లా నుండి 42 మంది ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మహాసభ సందర్భంలో ప్రతినిధులకు చక్కటి ఆతిథ్యం యిచ్చిన దైవాలరావూరు ప్రజలకు శ్రీ పూల సుబ్బయ్య అభినందనలు తెలియచేశారు.

జిల్లా కార్యవర్గానికి 13 మంది ఎన్నికైనారు. శ్రీ పెదవల్లి శ్రీరాములు కార్యదర్శిగానూ, శ్రీ నల్లూరి అంజయ్య శ్రీ పూల సుబ్బయ్య సహాయ కార్యదర్శులుగా ఎన్నికైనారు.

ఊరేగింపు—బహిరంగసభ

5 వ తేదీ రాత్రి వేయిమందితో ఊరేగింపు జరిగింది. పరిసర గ్రామాల్లో నుండి కూడా ప్రజలు పాల్గొన్నారు. శ్రీ ఎల్లమందారెడ్డి పెద్ద ఎర్రజెండా పట్టుకొని ప్రతినిధులతో సహా ఊరేగింపు అగ్రభాగాన నడిచారు.

రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరిగింది. వేదికపై నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఆసీనులయ్యారు. సభకు శ్రీ నాతాని వెంకటస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ఎల్లమందారెడ్డి శ్రీ పెదవల్లి శ్రీరాములు శ్రీ పాలి కొమ్ము కాశిరెడ్డి ప్రసంగించారు.

నాగులపాడు ప్రజానాట్యమండలి వారిచే 'ఇనస్పెక్టర్ జనరల్' నాటకం రసవత్తరంగా ప్రదర్శించబడింది.

స్వాగతం

ఎర్రజెండా జైత్రయాత్ర సందర్భంలో ఎర్రజెండాజిల్లాలోనికి వచ్చినప్పుడు, కార్యకర్తలు, ప్రజలు ఘనమైనస్వాగతం యివ్వాలని మహాసభ పిలుపు ఇచ్చింది.

మంగళగిరి, సెప్టెంబరు 9

ఈ నెల 8 వ తేదీ తెల్లవారుఝామున మంగళగిరి యెర్రచెరువుకట్ట సమీపంలో [illegible], గుంటూరు నుండి విజయవాడవైపు వస్తున్న లారీ క్రింద పడి సుమారు 60 సంవత్సరాల వయస్సుగల ముసలమ్మ మరణించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. (వి. వి.)

రాష్ట్ర ఉద్యోగులకు ఇంటిఅద్దె అలవెన్సు

శ్రీ గోవిందరావు డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబరు 8

చిత్తూరు, కడప, అనకాపల్లి, గుంతకల్లు, చీరాల మొదలైన ప్రాంతాలలో వున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు యివ్వడంలేదని, ఈ పట్టణాలలో వున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 1971 ఫిబ్రవరి నుండి యింటి అద్దె అలవెన్సును కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా చెల్లించాలని నేటి శాసనసభలో కమ్యూనిస్టు పక్ష ఉపనాయకులు శ్రీ కె. గోవిందరావు సావధానతీర్మానంపై ప్రసంగిస్తూ డిమాండ్ చేశారు.

ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సమాధానం చెబుతూ చిత్తూరు, కడప, గుంతకల్ పట్టణాలలో వున్న రాష్ట్ర ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు చెల్లిస్తున్నారని. అనకాపల్లి, చీరాల పట్టణాల విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

నగర విద్యార్థి ఫెడరేషన్ ఖండన

ఇటీవలి ఘటనలపై

హైదరాబాదు, సెప్టెంబరు 8

విశ్వవిద్యాలయం ఆవరణలోను, ఇంజనీరింగ్ కళాశాల, గాంధీ వైద్య కళాశాల ఆవరణలలో ఇటీవల జరిగిన ఘటనలపట్ల హైదరాబాదు విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నేడు ఖండించింది.

బంధించబడిన ఢాకా పట్టణం

అగర్తలా, సెప్టెంబరు 8

తూర్పుబెంగాల్ రాజధాని ఢాకా ప్రస్తుతం పూర్తిగా బంధించబడి వున్నది.

ఢాకా చుట్టూ పాక్ సైన్యంపూర్తి సహాయ ఏర్పాట్లు చేసినట్లు యిక్కడకు అందుకున్న వార్తలుతెల్పుతున్నాయి. రోడ్లు, జలమార్గాలపై సైన్యాన్ని నియమించి సాయుధ దళాలచే గేటు పద్ధతిని ఏర్పాటు చేశారు.

తూర్పు బెంగాల్‌లోని యితర ప్రాంతాలలో ఢాకాకుగల రైలు సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. విముక్తిసేనలు యింతకు పూర్వమే రోడ్డు సంబంధాలను తెగగొట్టారు.

తాడేపల్లిగూడెంలో రిక్షా కార్మికుల ఊరేగింపు

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు, తహశీల్దారుకు మహజర్లు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 8

రాష్ట్ర రిక్షాడ్రైవర్ల పిలుపు ననుసరించి తాడేపల్లి గూడెం, పెంటపాడు పట్టణాలకు చెందిన రిక్షాడ్రైవర్లు 2500 రిక్షాలతో ఆగస్టు 31 న ఊరేగింపు జరిపారు. తాడేపల్లి గూడెం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు, తహశీల్దారుకు మహజర్లు సమర్పించారు.

ప్రతి రిక్షాను ఎర్రజెండాలు, ప్లకార్డులు కట్టుకొని నినాదాలిస్తూ పెంటపాడు నుండి బయలుదేరిన ఊరేగింపు తాడేపల్లిగూడెం పోలీసు స్టేషనుకు, అక్కడనుండి తాలూకా ఆఫీసుకు వెళ్ళింది. సబ్‌ఇన్‌స్పెక్టరుకు, తహశీల్దారుకు మహజర్లు సమర్పించారు.

ఒక నెలలో తప్పకుండా లైసెన్సులు ఇస్తామని సబ్ ఇన్‌స్పెక్టరు వాగ్దానం చేశారు. కార్మికపేటలలో చౌకడిపోలు తెరిపిస్తామని తహశీల్దారు హామీ యిచ్చారు.

తదనంతరం తాలూకా ఆఫీసు ఆవరణలో జరిగిన సభలో శ్రీయుతులు గోపాలరావు, లచ్చిరెడ్డి సన్యాసిరావు, సీతారాం అప్పారావు, కాళ్ళ చంద్రరావు అధికార్లిచ్చిన సమాధానాలను వివరిస్తూ మాట్లాడారు.

ప్రొద్దుటూరు తహశీల్దారువద్దకు రాయబారం

శ్రీ ఈశ్వరరెడ్డి ప్రభృతులచే

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 8

ప్రొద్దుటూరు తాలూకా, పట్టణ ఆహార సమస్యపై కమ్యూనిస్టుపార్టీ, చేనేత పారిశ్రామిక సంఘనాయకులు ఈ నెల 1న తహశీల్దారు వద్దకు రాయబారం వెళ్ళారు.

రాయబారం వెళ్ళిన వారిలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. సుబ్బారెడ్డి, ఆఫీసు కార్యదర్శి శ్రీ పి. మహంతు, పట్టణ చేనేత పారిశ్రామిక సంఘ అధ్యక్షులు శ్రీ బొడం బాలయ్య, పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి వున్నారు.

ఆగస్టు 30, 31 తేదీలలో ఈ నాయకులు వెళ్ళి పట్టణంలో ఏర్పాటుచేసిన 6 చౌక ధాన్యం డిపోలను పరిశీలించారు.

తర్వాత సెప్టెంబరు 1 న తహశీల్దారును కలుసుకొని ప్రతి వార్డుకు డిపో పెట్టి, ప్రస్తుతమిస్తున్న 2 కిలోలు గాకుండా ఎక్కువ యివ్వాలని ప్రభుత్వం సహకార స్టోర్సుకు యివ్వవలసిన సబ్సిడీలను వెంటనే మంజూరుచేయాలని, మిల్లర్లు యివ్వవలసిన ధాన్యం లెవీని వెంటనే సేకరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో కార్మిక వర్గం, ముఖ్యంగా చేనేత పారిశ్రామికులు గణనీయంగావున్న ప్రాంతాలలో డిపోలు తెరవాలని నొక్కి చెప్పారు.

తహశీల్దారు సమాధానమిస్తూ పట్టణంలోని డిపోలను 6 నుండి 10 కి పెంచుతామని, ఈ డిపోలు సాధ్యమైనంతవరకు పేదలు నివసించే ప్రాంతాలకు అందుబాటులో వుంచుతామని, పట్టణంలోని మిల్లర్ల నుండి 200 బస్తాల ధాన్యం లెవీగావలసివుంటుందని. వాటిని త్వరగా సేకరించి ప్రస్తుతమిస్తున్న 2 కిలోలకన్నా అదనంగా యిచ్చేటట్లు చూస్తామని చెప్పారు.

ప్రభుత్వ వాగ్దానాలు త్వరలో అమలులోకి వచ్చేలాగున, గోధుమలు జొన్నలు కూడా చౌకధరలకు సరఫరా చేసేలాగున కిలో బియ్యం ఒకరూపాయి నుండి 85 పైసలకు తగ్గించేలాగున ప్రజానీకం ఏకమై ఆందోళన సాగించాలని తాలూకాకమ్యూనిస్టు సమితి, పట్టణ చేనేత పారిశ్రామిక సంఘం ఒక ప్రకటనలో కోరాయి.

పశ్చిమ బెర్లిన్ ఒప్పందం

(4 వ పేజీ తరువాయి)

బ్రాంట్ ప్రభుత్వ చర్యలకు అనుకూలతను వ్యక్తంచేయడానికి మా సంసిద్ధతను ప్రకటించాం. యూరప్‌లో ఇప్పటికీఖాయంగావున్న పరిస్థితికి సంబంధించిన సమస్యలన్నింటినీ, ప్రజల సహజీవనానికి ఆటంకంగా వున్న సమస్యలన్నింటిని పరిష్కరించడానికి మా శక్తికొలది పాటుపడతామని కూడా మేము చెప్పాం" అని హోనెక్కర్ వివరించారు.

పశ్చిమ బెర్లిన్‌లో జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ఉనికిని తగ్గించడాన్ని హర్షిస్తూ, "సోషలిస్టుదేశాలకు వ్యతిరేకంగా ప్రవృన్న యుద్ధానికి స్థావరంగా పశ్చిమ బెర్లిన్‌ను ఉపయోగించుకోవడాన్ని యిది నిరోధిస్తుంది" అని హోనెక్కర్ చెప్పారు. "పశ్చిమ బెర్లిన్ సమస్యలను ఉదాహరణకు ఆర్థిక సమస్యలను చర్చించేటట్లయితే అమెరికా దేశాల పార్లమెంటరీ బృందాల కమిటీలు అనుమతిస్తుము, ఏకకాలంలో గాకుండా, పశ్చిమ బెర్లిన్‌లో సమావేశం కావచ్చునని మేము రాయితీ ఇచ్చాము. అంతేగాకుండా, పశ్చిమ బెర్లిన్‌లో జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ఒక శాశ్వత సంధాన సంస్థద్వారా మూడు పశ్చిమ దేశాల తరపున మరియు సిటీ సెనెట్ తరపున ప్రాతినిధ్యం వహించవచ్చునని కూడా నిర్దేశించబడింది," అని ఆయన తెలియచేశారు.

రాయితీలను, పరిష్కార మౌలికఅంశాన్ని హోనెక్కర్ వివరిస్తూ, "అంతర్జాతీయ సమస్యల పరిష్కారంపట్ల మా మౌలిక వైఖరికి ఆటువంటి రాయితీలు అనుగుణమైనవే. శాంతి పరిరక్షణ అన్నది మహత్తర కర్తవ్యం. అందుకుగాను పరస్పర ప్రయోజనం దృష్టినుండి ఒప్పందాలు కుదుర్చుకోవలసి వుంటుంది. యూరప్‌లో శాంతి ఒప్పందం, శాంతిని పటిష్ఠ మొనర్చడమనే లక్ష్యానికి యీ రాయితీ దోహదం చేస్తుందా? లేదా? జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ సార్వభౌమాధికార హక్కులు, న్యాయబద్ధమైన ప్రయోజనాలు గౌరవించబడ్డాయా? లేదా అన్నది ప్రశ్న. దోహదం చేసింది. గౌరవించబడ్డాయి అని దృఢంగా ఈ ప్రశ్నలకు జవాబు చెప్పవచ్చు. అందువల్ల మా రాయితీలు సక్రమమైనవి. ఉభయతారకమైనవి" అని చెప్పారు.

జి. డి. ఆర్. కు, జి. డి. ఆర్. భూభాగాన్ని వినియోగించుకోగోరుతున్న పక్షాలకు మధ్య రెండవ దశ చర్చలను ప్రస్తావిస్తూ, "జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రాముఖ్యం, అంతకన్నా మించి దాని ఒప్పందాల స్వతంత్ర స్వభావాన్ని ఇది తెలుపుతోంది" అన్నారు. ఇటీవల జరిగిన ఎస్. ఇ. డి. మహాసభ ప్రకటించిన అభిప్రాయాన్ని ఆయన పునః ప్రస్తావించారు. "మేము హెచ్చరికలను గుర్తించి పశ్చిమ బెర్లిన్ ప్రత్యేక రాజకీయ ప్రతిపత్తిగల నగరమని, అది ఎన్నటికీ జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో భాగం కాదని, కాబోదని ప్రకటించాం" అని చెప్పారు. అది యిప్పుడు నిరూపణ అయింది.

"పోట్స్‌డాం ఒప్పందంపై సంతకాలు చేసిన రాజ్యాలు 26 సంవత్సరాల తర్వాత నూతన సంయుక్త ఒప్పందానికి వచ్చాయి. యూరప్ పరిస్థితిలోని యీ అనుకూల మార్పును దృఢపరచుకోవటమే కాక అభివృద్ధి చేసేందుకు తోడ్పడటం చాలా అవసరం. అంతేగాక, సుస్థిర శాంతి భద్రతల మార్గంలో సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధకులు ప్రతిష్ఠించిన అసంఖ్యాక తీవ్ర ప్రతిబంధకాలను అధిగమించవలసి వుంది" అని హోనెక్కర్ హెచ్చరిస్తూ ఆశాభావం ప్రకటించారు.

రేడియో

శనివారం సెప్టెంబరు 11

శక 1893 ★ భాద్రపదం 20

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం: 6.00 వందేమాతరం, శుభోదయం: ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, అన్నమాచార్య కీర్తనలు; 6.40 సూక్తిముక్తావళి; 6.45 పొలం పనులు; 6.55 వేణువు: నిలయ విద్వాంసులు; 7.02 ఆం. వా; 7.04 విరామ సంగీతం; 7.05 తె. వా; 7.15 సంగీత శిక్షణ, దేశభక్తిగేయం; 7.30 పాలవెల్లి; 8.00 హిం. వా; 8.10 ఆం. వా; 8.20 ఎమ్. వి. మాణిక్యం: వీణ; 9.00 హిం. వా; 9.02 ఆం. వా; 9.04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్రతరంగిణి; 12.30 తె. వా; 12.40 కార్మికుల కార్యక్రమం; 1.10 పసిడిపంటలు; 1.20 చిత్రతరంగిణి; 1.30 హై. వలె; 2.00 ఆం. వా; 2.10 వాతావరణ సూచన; 2.11 ఎం. వి. మాణిక్యం: వీణ; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 హై. వలె; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 సంప్రదాయ సంగీతం; 6.25 వ్యవసాయదారులకు; 6.30 కవ్వింత; 7.02 ఆం. వా; 7.04 విరామ సంగీతం; 7.05 తె. వా; 7.15 [illegible]; 7.45 వార్తావాహిని హై. రిలే; 8.00 యువభారతి; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 త్రిశంకు స్వర్గం - నాటిక హై. రిలే; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఢి. రిలే; 11.00 హిం. వా; 11.02 ఆం. వా; 11.04 జన గణ మన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. [740 కిలో సై]

ఉదయం: 6.00 వందేమాతరం; 6.02 ఆం. వా; 6.04 మంగళధ్వని, కార్యక్రమవివరణ 6.10 భక్తిరంజని; 6.40 సూక్తిముక్తావళి; 6.45 టి. ఎస్. చంద్రశేఖరన్ - వేణువు; 7.02 ఆం. వా; 7.04 కార్యక్రమ వివరణ; 7.05 తె. వా; 7.15 జె. నటరాజన్-గాత్రం; 7.45 చిత్రగీతి; 8.00 హిం. వా; 8.10 ఆం. వా; 8.20 వి. వలె; 9.00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12.30 తె. వా; 12.40 కార్మికుల కార్యక్రమం; 1.10 టి. ఎస్. చంద్రశేఖరన్ - వేణువు; 1.30 జె. నటరాజన్-గాత్రం; 2.00 ఆం. వా; 2.10 వాతావరణసూచన. చిత్రగీతి; 2.30 బాలానందం; 4.02 ఆం. వా; 3.04 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 టి. ఎస్. చంద్రశేఖరన్ - వేణువు; 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉ. వా; 6.25 వ్యవసాయదారులకు; 6.30 గ్రామసీమలు; 7.00 అనగ అనగ: కథావళి (పిల్లలకు); 7.05 తె. వా; 7.15 ఇల్లూ వాకిలీ; 7.30 లలిత సంగీతం; 7.45 వార్తావాహిని; 8.00 చిత్రగీతి; 8.30 ఆంగ్లమున; 8.45 సుభసంసారం నందికా కార్యక్రమం; 8.45 హిం. వా; [illegible]; 9.00 ఆం. వా; 9.15 నాటిక; 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం; 11.00 హిం. వా; 11.02 ఆం. వా. 11.04 వాతావరణ సూచన; జన గణ మన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

217.4 మీ. [1380 కిలో సై]

ఉదయం: 6.30 వందేమాతరం, 6.40 ఈశ్వర అల్లా తేరేనాం; 7.00 హిం. వా; 7.02 విరామ సంగీతం; 7.05 యువవాణి; 8.50 ఉ. వా; 9.00 రంజాన్‌ఖాన్-సారంగి; 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 కుమార్ గంధర్వ; 2.10 హిం. వా; 2.20 ఫిల్మిగానే; 2.30 కన్నడ కార్యక్రమం; 3.00 హిం. వా; 3.02 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 యువవాణి; 6.05 హిం. వా; 6.10 యువవాణి; 7.00 హిం. వా; 7.02 యువవాణి; 7.45 హిం. వా; 7.50 యువవాణి; 8.00 హిం. వా; 8.02 విరామ సంగీతం; 8.05 పన్నాలాల్ ఘోష్ - వేణువు; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 ప్రాదేశిక్ సంగీత్; 8.45 హిం. వా; 9.00 ఫిల్మిగానే; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.30 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. [1420 కిలోసై.]

ఉదయం: 6.50 వందేమాతరం, మంగళధ్వని; 6.55 విరామ సంగీతం; 7.02 ఆం. వా; 7.04 విరామ సంగీతం; 7.05 తె. వా; 7.15 గాత్రం; 7.45 సంగీతమంజరి; 8.00 హిం. వా; 8.10 ఆం. వా; 8.20 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 తె. వా; 12.40 వాద్య సంగీతం; 12.50 గీతమంజరి; 1.00 కార్యక్రమ వివరణ; 1.02 ఆం. వా; 1.04 హిందుస్థానీ సంగీతం; 1.30 ప్రసారసమాప్తి.

77 రోజు

జెమినీ సమర్పించు

మధు మూవీస్

కళ్యాణ మంటపం

(పూర్తి రంగుల చిత్రం)

దర్శక, నిర్మాత: వి. మధుసూదనరావు

నవయుగ



రేపే విడుదల!

ఈ దిగువకేంద్రములలో ప్రారంభం

ఉదయం గం॥ 10-45 ని॥ల ఆటతో

బి. విఠలాచార్య సమర్పించు

శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి

సీ.ఐ.డి. రాజు

ప్రొడ్యూసర్: బి.వి. శ్రీనివాస్. డైరెక్టర్: కె.యస్.ఆర్. దాస్

జైహింద్ టాకీస్	విజయవాడ
విజయ టాకీస్	గుంటూరు
రామకృష్ణపిక్చర్‌ప్యాలెస్	విశాఖపట్నం
రంగమహల్	నెల్లూరు
వెంకటనాగదేవిపిక్చర్‌ప్యాలెస్	రాజమండ్రి
క్రౌన్ టాకీస్	కాకినాడ
విశ్వశాంతిథియేటర్	ఏలూరు
వీనస్ పిక్చర్ ప్యాలెస్	తెనాలి
లక్ష్మీసరస్వతి టాకీస్	విజయనగరం
దుర్గామహల్	మచిలీపట్నం
స్వామీజీ టాకీస్	భీమవరం
బాలాజీ థియేటర్	గుడివాడ
వేంకటేశ్వర టాకీస్	అమలాపురం
రాయల్ టాకీస్	తణుకు
జయరాం టాకీస్	ఒంగోలు
సీతారామ టాకీస్	శ్రీకాకుళం
ప్రభాత్ టాకీస్	తాడేపల్లిగూడెం
సుదర్శన్ రీగల్	హైదరాబాద్
చిత్రాణి	సికింద్రాబాద్
రమేష్ టాకీస్	నిజామాబాద్
ప్రభాత్ టాకీస్	ఖమ్మం
అశోక్ టాకీస్	మహబూబ్‌నగర్
వేంకటేశ్వరటాకీస్	తిరుపతి
కృష్ణాపిక్చర్‌ప్యాలెస్	కడప
అలంకార్ టాకీస్	కర్నూలు
వేంకటేశ్వరటాకీస్	అనంతపురం
రాయల్‌పిక్చర్‌ప్యాలెస్	బళ్ళారి

అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్

విశాలాంధ్ర

1971 సెప్టెంబరు 10 శుక్రవారం

వెనకడుగు

పత్రికా యాజమాన్య వికేంద్రీకరణపై ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు మాత్రమే చేసిందని ముసాయిదా బిల్లును రూపొందించలేదని ఈ బిల్లు ప్రవేశానికి కాల నిర్ణయం ఏదీలేదని సమాచార శాఖా మంత్రిణి శ్రీమతి నందినీ శతపథి ప్రకటించటం దిగ్భ్రాంతి కలిగించి తీరుతుంది.

కంపెనీ వ్యవహారాల శాఖ, సమాచార మంత్రిత్వ శాఖ కలిసి ఈ ముసాయిదా బిల్లును రూపొందించినట్లు క్లాజులతో సహా ఆగస్టు 19 న వార్త వెలువడ్డది. నాటినుండి పాత్రికేయులు, ప్రజాతంత్ర వాదులు ఈ బిల్లును బలపరుస్తూ, సవరణలు సూచిస్తు ఆందోళన సాగిస్తున్నారు. మోహన్ ధారియా వంటి కేంద్ర మంత్రులు ఈ సభలలో పాల్గొని ముసాయిదా బిల్లును బలపరచవలసిందిగా ప్రసంగాలు చేశారు.

తీరా నేడు మరొక కేంద్ర మంత్రి శ్రీమతి శతపథి. ఇది అసలు ముసాయిదా బిల్లే కాదు, కేవలం అభిప్రాయ సేకరణ పత్రం అనడంలో ఉద్దేశమేమి? ఈ దిగ జారుడుకు కారణమేమి?

ముసాయిదా బిల్లు వెలువడినప్పటినుండి పత్రికా సంపాదకులు, గుత్త పెట్టుబడిదార్లు ఈ బిల్లుపై దాడి ప్రారంభించారు. బహిరంగ ప్రకటనలు. ప్రసంగాలు మాత్రమే కాక. చాటుమాటుగా ప్రభుత్వంపై విపరీతమైన వత్తిడిని ప్రయోగించసాగారు.

తమకు అనుకూలురైన 'సంపాదకుల'ను సమావేశపరచి, గుత్త పత్రికాధిపతులు, బిల్లుకు వ్యతిరేకంగా ఒకనివేదికను ప్రభుత్వానికి అందించినట్లు తెలుస్తున్నది. బిల్లును సూటిగా నిరాకరించక ప్రెస్‌కౌన్సిల్‌కు బిల్లును పరిశీలనార్థం నివేదించవలెనని వీరు సూచించినట్లు కూడా వార్త.

ఇలాంటి వత్తిడికి ప్రలోభాలకు, బెదిరింపులకు ప్రభుత్వం లొంగుతున్నదనటానికి శ్రీమతి శతపథి ప్రకటన తార్కాణం.

పత్రికలపై గుత్తవర్గాల యాజమాన్యం తొలగించాలనే ఆందోళన ఈ నాటిదికాదు. 1954 లోనే ప్రెస్ కమిషన్ ఈ విషయమై ప్రతిపాదనలు చేసింది. ఆ కమిషన్ సూచనలలో ఒకటైన పుటలనుబట్టి ధరల నిర్ణయం, 'భావ ప్రకటనా స్వేచ్ఛ'కు విరుద్ధమంటూ ఆ నాడు సుప్రీంకోర్టు కొట్టివేసింది. అట్టి అప్రతిష్ఠాకరమైన తీర్పు యిచ్చిన నాటి సుప్రీంకోర్టు జడ్జి శ్రీ రాజగోపాల అయ్యంగార్ నేడు ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షులుగా వున్నారు. అట్టి ప్రెస్ కౌన్సిల్‌కు ఈ బిల్లును నివేదించాలనటం, బిల్లును బుట్టదాఖలు చేయటంతో సమానం.

17 సంవత్సరాలపాటు ప్రెస్‌కమిషన్ చేసిన సిఫారసులను త్రోసిపుచ్చి, పత్రికారంగంలో ఉద్దేశపూర్వకంగా గుత్తవర్గాలను పెంచి పోషించిన ప్రభుత్వం ఇందులో ప్రథమ నేరస్తురాలు.

ప్రభుత్వ ప్రత్యక్ష ప్రోత్సాహంతో గుత్తపత్రికలు ఈనాడు తమ కబంధ హస్తాలను పెంచుకున్నాయనే వాస్తవాన్ని గుర్తించడం అవసరం.

హిందూస్థాన్ టైమ్స్ పత్రిక బిర్లాలది. ఈ పత్రికకు భవన నిర్మాణార్థం యల్. ఐ. సి 50 లక్షల రూ॥ రుణం ఇచ్చింది. గోయంకా పత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మధుర, అహ్మదాబాదులలో శాఖలు స్థాపించటానికి అనుమతి మాత్రమేగాక, టన్నులకొద్ది న్యూస్‌ప్రింట్ కోటాను ప్రభుత్వంఇచ్చింది పి. టి. ఐ వార్తా సంస్థకు భవన నిర్మాణానికై 50 లక్షల రుణం ఇవ్వటమే కాక, ఏటా సర్వీసు ఛార్జీల క్రింద 40 లక్షలు చెల్లిస్తున్నది

కోటి రూపాయల పెట్టుబడితో, గోయంకా ఈ నాడు 30 కోట్ల నిధులపై పెత్తనం సంపాదించి, పత్రికా రంగంలో వచ్చిన లాభాలను ఇతర పరిశ్రమలకు తరలించి, చట్టా వ్యాపారం చేస్తూ వాటాదార్లను ఎలా మోసం చేస్తున్నాడో ఇటీవలనే వెల్లడైంది.

పాముకు పాలుపోసి పెంచినట్లుగా ఇంతకాలం ప్రభుత్వం ఈ గుత్త పత్రికాధిపతులను పెంచి పోషించింది. ఎన్నికలలో వారందరూ, కాంగ్రెసుకు వ్యతిరేకంగా. మితవాద మతవాద శక్తులకు వత్తాసు నివ్వటంతో. వీరి ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించింది. ముసాయిదా బిల్లును తయారు చేసింది. తిరిగి గుత్త వర్గాల వత్తిడికి లొంగి ఇది ముసాయిదా బిల్లు కాదు. కేవలం అభిప్రాయ సేకరణ పత్రం అంటూ వెనకడుగు వేస్తున్నది.

ప్రభుత్వ ద్వంద్వ స్వభావం ఈ సందర్భంలో స్పష్టంగా వ్యక్తమౌతున్నది. ప్రజాతంత్ర శక్తుల వత్తిడికి లొంగి గుత్త వర్గాలపై చర్యలు తీసుకోటానికి ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు చేస్తుంది. తిరిగి గుత్తవర్గాల వత్తిడికి లొంగి ఆ ప్రతిపాదనలను బుట్టదాఖలుచేసి వారితో బేరసారాలతో సరిపుచ్చుకోవాలని ఎత్తుగడలు వేస్తుంది. ప్రజాతంత్ర కోర్కెలను తమ సంకుచిత వర్గ ప్రయోజనాల సాధనకు దుర్వినియోగపరచుకోజూస్తున్నది.

ఈ పరిస్థితులలో పాత్రికేయులు, ఇతర ప్రజాతంత్ర వాదులు సమైక్య ఆందోళన చేయకపోతే. యాజమాన్య వికేంద్రీకరణ బిల్లు వాయిదా పడటమో. బుట్టదాఖలు కావటమో తప్పక జరిగి తీరుతుంది. 'భావప్రకటనా స్వేచ్ఛ'కు ఇది ప్రమాదమంటూ గుత్త పత్రికాధిపతులు చేస్తున్న దుష్ప్రచారానికిలోనుగాక, విద్యావంతులు, మేధావులు, పాత్రికేయులు. తదితర ప్రజాతంత్రవాదులు పెద్దఎత్తున ఆందోళనచేయడం ఒక్కటే ఈ ప్రమాద నివారణకు మార్గం.

పశ్చిమ బెర్లిన్ ఒప్పందం సోషలిస్టు దేశాల శాంతి పరిరక్షణ విధానానికి విజయం: హోనెక్కర్ హర్షం

శ్రీమతి మార్గరెట్ విత్రా

ఐ. పి. ఎ. బెర్లిన్ విలేకరి

గత 20 సంవత్సరాలకు పైబడి ప్రపంచంలో పదేపదే ఉద్రిక్తతలకు మూలకేంద్రమైన పశ్చిమ బెర్లిన్ సమస్యపై నాలుగు రాజ్యాల రాయబారులు 17 మాసాల పాటు సంప్రదింపులు జరిపి ఒక ఒప్పందంపై ఇటీవల సంతకాలు చేశారు. పశ్చిమ బెర్లిన్ ఘర్షణలకు కేంద్రంగా వుండటాన్ని ఆపుచేయకపోతే యూరప్‌లో శాంతి, భద్రత ముందడుగు వేయజాలదని యూరప్ ప్రజలు అధికాధికంగా భావిస్తూ వచ్చారు.

సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు మధ్య కుదిరిన చతుష్పక్ష ఒప్పందంలో, "ఉద్రిక్తతల తొలగింపుకు దోహదం చేస్తామని, చిక్కులను పరిష్కరించేందుకు కృషిచేస్తామని" స్పష్టీకరించారు. బలప్రయోగానికి స్వస్తి చెబుతామని, నేడు నెలకొనివున్న పరిస్థితి ఏకపక్షంగా మార్పు చెందదని ఆ ఒప్పందంలో పేర్కొన్నారు. యూరప్‌లో శాంతి పరిరక్షణ ఒప్పందం దిశగా యిది పెద్ద ముందంజ.

జి. డి. ఆర్. చొరవ

పశ్చిమ బెర్లిన్, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ భూభాగంలోవున్న దృష్ట్యా. జి. డి. ఆర్. ప్రభుత్వ, ప్రజల విస్తృత ప్రయోజనాలతో ఇది ముడిపడి వున్నందున జి. డి. ఆర్.కు సంబంధించి ఈ ఒప్పందానికి ప్రత్యేక ప్రాముఖ్యం వుంది. పశ్చిమ బెర్లిన్ సమస్య పరిష్కారం, అందుకు సంబంధించిన వారందరికీ లాభకరంగా వుండాలని, తమ దేశ సార్వభౌమాధికార హక్కులను, న్యాయబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించే విధంగా వుండాలనే దృష్టితో జి.డి.ఆర్. ఎల్లప్పుడు కృషిచేస్తూ వచ్చింది. ఉభయ జర్మన్ దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పుకొవడం, ఎర్‌ఫర్ట్, కాజల్ శిఖరాగ్ర సమావేశాల వంటి ఉద్రిక్తతల సడలింపు క్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి గత రెండు సంవత్సరాలలో జి. డి. ఆర్. అనేక చొరవలు తీసుకున్నది. నాలుగురాజ్యాల రాయబారుల సంప్రదింపులు జరుగుతుండగానే. జి. డి. ఆర్. చొరవపై ఉభయజర్మన్ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య: పశ్చిమ బెర్లిన్, జి. డి. ఆర్. మధ్య చర్చలు జరిగాయి.

పశ్చిమ బెర్లిన్ సమస్య పరిష్కారానికి జి. డి. ఆర్. సూచించిన నిర్దిష్ట ప్రతిపాదనలు ప్రస్తుత నాలుగు రాజ్యాల ఒప్పందంలో విరివిగా ఆమోదించబడ్డాయి.

మూడు పశ్చిమ రాజ్యాలు ఒక లిఖితపూర్వక అంతర్జాతీయ ఒప్పందంలో ప్రప్రథమంగా జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ అస్తిత్వాన్ని, దాని సార్వభౌమాధికారాన్ని అంగీకరించ వలసి వచ్చింది. పశ్చిమ బెర్లిన్ జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో భాగం కాదని, దానిచే పరిపాలించబడరాదని నిర్ద్వంద్వంగా ప్రకటించవలసి వచ్చింది.

పశ్చిమజర్మనీ వాదన నిరాకరణ

పశ్చిమ బెర్లిన్.జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో భాగం కాదని ఒప్పందంలో స్పష్టీకరించబడినందున, అందుకు భిన్నంగా ఫెడరల్ అధ్యక్షుడు. ఫెడరల్ ఛాన్సలర్, ఫెడరల్ ప్రభుత్వం, ఫెడరల్ అసెంబ్లీ, పార్లమెంటు కమిటీలు. ప్రాక్షన్‌లతో సహా ఫెడరల్ కౌన్సిల్. ఫెడరల్ మంత్రులు అలాగే వారిశాఖలు, ఫెడరల్ కోర్టులు. ఇతర ప్రభుత్వ సంస్థలు పశ్చిమ బెర్లిన్‌లో రాజ్యాంగ పరమైన లేదా అధికారిక చట్టాలు చేయరాదని ఒప్పందంలో ప్రకటించబడింది. [illegible] ఈ అధికారాలవల్లనే పశ్చిమ జర్మనీ, పశ్చిమ బెర్లిన్ తమ దేశంలో భాగమన్న వాదనను ప్రతిపాదించినదృష్ట్యా ఇది అత్యంత ప్రాముఖ్యతగల విజయం. పశ్చిమ జర్మనీ అధికారుల కార్యకలాపాలు, ఇతర అధికార చట్టాలు జి. డి. ఆర్. పైన దాని సార్వభౌమాధికార హక్కులపైన దాడిచేయడానికి ఉపయోగించబడినందున అవి ఎల్లప్పుడు ఉద్రిక్తతలకు త్రోవతీశాయి.

"బెర్లిన్‌లోని మూడు పశ్చిమరంగాలను" మాత్రమే ఒప్పందంలో ప్రస్తావించడం ఆసక్తిదాయకమైనది. జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ రాజధానిగావున్న బెర్లిన్ భాగాన్ని ఒప్పందంలో ఒక అంశంగా చేర్చక పోవడం పశ్చిమ జర్మనీ, ఇతర పశ్చిమ దేశాలలోని అభివృద్ధి నిరోధక వర్గాల అభీష్టానికి, ఆశాభావానికి పూర్తిగా వ్యతిరేకం. పశ్చిమదేశాలు, అసలులో వున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవలసి వచ్చిందని, ఆ ప్రాతిపదికపై పశ్చిమ బెర్లిన్‌గూర్చి మాత్రమే ఒప్పందానికి వచ్చాయని ఇది తెలుపుతోంది.

ఇకమీదట ఒక అంగీకృత ప్రాతిపదికపై మరింత సులువుగా జి. డి. ఆర్. భూభాగం మీదుగా రవాణాలు జరుగుతాయి. కాబట్టి పశ్చిమ బెర్లిన్ ప్రజలు లాభపడతారు. జి. డి. ఆర్. ను సందర్శించే ఇతరులకు వర్తించే షరతులపై పశ్చిమ బెర్లిన్ పౌరులు కూడా జి. డి. ఆర్. ను దాని రాజధానిని సందర్శించవచ్చు.

యూరప్‌లో శాంతికి దోహదం

నాలుగు రాజ్యాల ఒప్పందం పట్ల యూరప్ అంతటా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో వ్యక్తమైన అభిప్రాయం అత్యంత అనుకూలంగా వుంది. సోవియట్ యూనియన్. పోలెండ్‌లతో పశ్చిమ జర్మనీ గత సంవత్సరం సంతకాలు చేసిన ఒప్పందాలకు ఆమోదంపొందడానికి పశ్చిమబెర్లిన్ ఒప్పందం ఇప్పుడు మార్గం సుగమంచేసిందని యూరప్ ప్రజలు భావిస్తున్నారు. ఓడర్ నిస్సీ సరిహద్దులతో సహా యూరప్‌లోని యుద్ధానంతర సరిహద్దులను, తూర్పుజర్మనీ, పశ్చిమజర్మనీల సరిహద్దులను పశ్చిమజర్మనీ ఆ ఒప్పందాలలో మొట్టమొదటిసారిగా గుర్తించినవిషయం పాఠకులకు విదితమే. అఖిల యూరప్ భద్రత, సహకార మహాసభ ఏర్పాటుకు పశ్చిమ జర్మనీ. దాని నాటోకూటమి మిత్రులు ఇక అవరోధాలు కల్పించ బోరనికూడా వారు ఆశిస్తున్నారు. రెండు సార్వభౌమాధికార జర్మన్ దేశాల మధ్య పూర్తిగా సాధారణ సంబంధాలు ఏర్పడటానికి, ఐక్యరాజ్య సమితిలో దాని ఏజెన్సీలన్నిటిలో ఆ దేశాలు ప్రవేశించడానికి ఈ పరిష్కారం దోహదంచేస్తుంది.

హోనెక్కర్ విశ్లేషణ

జి. డి. ఆర్. కమ్యూనిస్టుపార్టీ (ఎస్. ఇ. డి.) ప్రథమ కార్యదర్శి ఎరిక్ హోనెక్కర్ ఈఒప్పందాన్ని వివరంగా విశ్లేషించారు. ఇక్కడి ప్రముఖ దినపత్రిక న్యూస్‌డ్యూష్‌లాండ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాలుగు రాజ్యాల ఒప్పందానికిగల గణనీయమైన ప్రాముఖ్యతను ఆయన హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఇది "సోవియట్ యూనియన్. ఇతర సోషలిస్టుదేశాల నిరంతర, వివేకవంతమైన శాంతి పరిరక్షణ విధాన" ఫలితమని ఆయన చెప్పారు. "సంప్రదింపుల కాలంలో జి. డి. ఆర్. ఎల్లప్పుడు నిర్మాణాత్మకమైన సహాయాన్ని అందించింది. ఇది మా విదేశాంగ విధానానికి కూడా విజయమని మేము పరిగణించడం సమర్థనీయమే" అని చెప్పారు.

"ఇది, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, దాని భూభాగం, దాని ఉత్తర్వులు ప్రస్తావించబడిన అంతర్జాతీయ ఒప్పందం. జి. డి. ఆర్. అంతర్జాతీయ పరిస్థితి మరింత బలపడిందని నిస్సందేహంగా చెప్పవచ్చు" అని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్, పోలెండ్‌లతో పశ్చిమ జర్మనీ కుదుర్చుకున్న ఒప్పందాలు ఇప్పుడు ఆమోదముద్ర పొందుతాయన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ఇది "ఒప్పంద విస్తృత ప్రాముఖ్యతనుచాటే కొత్త పుట తెరవడానికి దోహదం చేస్తుంది. యూరప్‌లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న సమస్యలు సంప్రదింపుల ద్వారా పరిష్కారం కాజాలవని యిక ఎవరూ చెప్పలేరు. ప్రతి ఒక్కరూ వాస్తవపరిస్థితులను చూడాలి. యూరప్ నడిబొడ్డున అత్యంత చిక్కులతో కూడిన సమస్యపై నాలుగు రాజ్యాల ఒప్పందం యిందుకు ఉదాహరణ" అని హోనెక్కర్ వక్కాణించారు.

ఒప్పందం ఎలా సాధ్యమైంది?

నేడు ఇది ఎందుకు సాధ్యమైంది. అన్న విషయాన్ని వివరిస్తూ "ప్రస్తుతం ప్రపంచంలోని శక్తుల బలాబలాల పొందికవల్ల ఇది సాధ్యమైంది. సోవియట్ యూనియన్, జి.డి. ఆర్.తో సహా ఇతర సోషలిస్టు దేశాల సమన్వయ శాంతి విధానం వల్ల ఇది సాధ్యమైంది. శాంతి, ఒప్పందం విధానాన్ని ప్రజలు పెద్దఎత్తున బలపరుస్తున్నారు. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ప్రజలు కూడా బలపరుస్తున్నారన్నది వాస్తవం" అని ఆయన చెప్పారు.

పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ విధానం పట్ల జి. డి. ఆర్ వైఖరిని పునరుద్ఘాటిస్తూ "అస్తిత్వంలోని వాస్తవాలను పరిగణనలోకి తీసుకొనే

(మిగతా 3 వ పేజీలో)

అటవీ బంజర్లు విడగొట్టి పంపకం చేయాలి

ఏలూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభ డిమాండ్

ఏలూరు, సెప్టెంబరు 9

తాలూకాలోని అటవీ బంజరును విడగొట్టి వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు పట్టాలను యివ్వాలని ఏలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది

ఏలూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ 9 వ మహాసభఏలూరులో ఈ నెల 2వ తేదీన జరిగింది. శ్రీ నేతల పోతరాజు, శ్రీ సంపెంగ కృష్ణారావు శ్రీ అంగలూరి తాతయ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

భూపోరాటం సందర్భంలో రాజమండ్రి జైల్లో మృతిచెందిన వెంకటరత్నానికి రెండు మహాసభల మధ్యకాలంలో మృతిచెందిన కమ్యూనిస్టుపార్టీ నాయకులకు మహాసభ శ్రద్ధాంజలి ఘటించింది. ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కొండు సుబ్బారావు పార్టీ నిర్మాణంపై ప్రసంగించారు. తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పులవర్తి విజయసారధి పార్టీ కార్యకలాపాల రిపోర్టు యిచ్చారు. రిపోర్టుపై చర్చలలో 10 మంది పాల్గొన్నారు. అనంతరం రిపోర్టును, జమా ఖర్చులను మహాసభ ఆమోదించింది.

27 మందితో తాలూకా సమితిని, తొమ్మిది మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ పులవర్తి విజయసారధి కార్యదర్శిగానూ. శ్రీ సంపెంగ కృష్ణారావు సహాయకార్యదర్శిగాను ఎన్నికైనారు జిల్లా పార్టీ మహాసభకు 25 మంది ప్రతినిధులను, 5 గురిని ఆహ్వానితులను ఎన్నుకున్నారు.

తీర్మానాలు

బంగ్లాదేశ్‌ను గుర్తించాలనీ, ఇండో-సోవియట్ మైత్రీ ఒప్పందాన్ని హర్షిస్తూ వ్యవసాయ కార్మికులకు పేద ప్రజలకు పనులు కల్పించాలనీ, కిలో బియ్యం 75 పైసలకు అమ్మించాలనీ డెల్టా ప్రాంతంలో మురుగు నీటి పారుదల సౌకర్యాలు కలిగించాలనీ, శిస్తు, అన్నిరకాల అప్పుల వసూలును వాయిదావేయాలని తీర్మానించారు.

కొల్లేటి రైతాంగానికి శిస్తు బకాయీలు అప్పులు రద్దుపరచి రాబోవు దాళ్వా సాగుకు అప్పులు మంజూరు చేయాలని మరో తీర్మానం చేశారు.

సిండికేట్ నాయకత్వంపై విశ్వాసంలేదు

రామ్‌సుభాగ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

సిండికేట్ అగ్ర నాయకత్వంపై తనకు విశ్వాసంపోయిందని డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

జంతర్ మంతర్ (సిండికేట్ ఢిల్లీ కార్యాలయ ప్రదేశం) అగ్ర పీఠాధిపతులపై నాకు విశ్వాసంలేదు అని ఆయన ప్రకటించారు.

ఈ క్లిష్టసమయంలో కాంగ్రెసు ఐక్యతకోసం సమిష్టిగా కృషిచేయాల్సివుందని ఆయన అన్నారు. రాజ్యాంగ సవరణల ప్రతిపాదనపట్ల జంతర్ మంతర్ అగ్రపీఠాధిపతులు వ్యతిరేకత ప్రకటించడం శ్రీ రామ్ సుభాగ్‌కు విచారం కల్గించింది.

సిండికేట్ పార్టీ కార్యకర్తలకు సక్రమమైన మార్గాన్ని చూపటంలో నాయకత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.

తాను సిండికేట్‌ను వదిలిపోననీ అయితే రెండు కాంగ్రెసులను కలపటానికి ప్రయత్నిస్తాననీ ఆయన చెప్పారు.

సిండికేట్ పార్టీ అధ్యక్షులుగా పోటీ చేస్తారా? అని విలేకరులు ప్రశ్నించగా అసలు ఎన్నిక లెక్కడున్నాయి? అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

రెండురోజులపాటుజరిగినసిండికేట్ కార్యవర్గ సమావేశంలో భారత సోవియట్ మైత్రీ ఒప్పందం, 25 వ రాజ్యాంగ సవరణ బిల్లు, వార్తాపత్రికల యాజమాన్య వికేంద్రీకరణవంటి కీలకాంశాలపై చర్చలలో శ్రీ రామ్‌సుభాగ్ ప్రభుత్వ విధానాన్ని గట్టిగా బలపర్చారు.

భారత్‌కు యాహ్యాఖాన్‌వల్ల ఏర్పడిన ప్రమాదాన్ని భారత్ సోవియట్ మైత్రీ ఒప్పందం పూర్తిగా నివారించిందనటంలో ఏ మాత్రం సందేహంలేదు. అని రామ్ సుభాగ్ పత్రికలవారికి చెప్పారు. రాజ్యాంగ సవరణ బిల్లు మొత్తంపై తనకు ఆమోదయోగ్యమేనని అయితే ఇది చిన్న చిన్న ఆస్తుల యజమానులకు నష్టం కల్గించరాదన్నది తన అభిప్రాయమన్నారు.

వార్తా పత్రికల పరిశ్రమను సక్రమపరచే యీ చర్యను తాను బలపరుస్తున్నానన్నారు.

"దాదాపు అన్ని ప్రధాన వార్తా పత్రికలు ఏదో ఒక గొడుగు సంస్థ యాజమాన్యం క్రింద వున్నాయన్న సంగతి అందరికీ తెలుసు. ఆ పత్రికలలో ఉద్యోగుల అభిప్రాయాలు గాక పత్రికల యజమానుల అభిప్రాయాలే అందులో వుంటాయి. ఈ స్థితిని యాజమాన్య వికేంద్రీకరణ, కార్మికులకు నిర్వహణలో భాగస్వామ్యం యివ్వడంమార్చ గలుగుతుంది అని ఆయన చెప్పారు.

టీచర్ల సమస్యలపై రాయబారాలు

విజయవాడ, సెప్టెంబరు 9

పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు పించను సౌకర్యం వెంటనే కలగచెయ్యాలనీ, పి. ఎఫ్. చందాదారులు కానివారికి, వారి కరువుభత్యంలో మినహాయించిన డబ్బును వెంటనే వాపసు చెయ్యాలని, ఒక క్రమపద్ధతి ప్రకారం సీనియారిటీని అమలు జరపాలనీ కోరుతూ వివిధ సమితులలో ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు అధికార్లకు మెమొరాండాలు సమర్పించారు.

రాష్ట్ర ఫెడరేషన్ ఆదేశానుసారం కడప జిల్లా రాయచోటి సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) ఆధ్వర్యాన బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుకి యీ నెల 2 వ తేదీన ఉపాధ్యాయుల కోర్కెలపై ఒక మెమొరాండం సమర్పించారు.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ఈశ్వరయ్య ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ దిలావర్‌ఖాన్, సమితి విద్యావిస్తరణాధికారి చర్చలలో పాల్గొన్నారు.

కడపలో

రాష్ట్ర ఫెడరేషన్ ఆదేశం మేరకు కడప పట్టణ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రతినిధివర్గం మున్సిపల్ కమిషనర్‌కు యీనెల 2 వ తేదీన మెమొరాండం సమర్పించారు.

ప్రతినిధివర్గానికి పట్టణ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. మొహిద్దీన్‌పీరా, కార్యదర్శి శ్రీ యం. పార్థసారధి. నాయకత్వం వహించారు.

పట్టణ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం

సాయంకాలం పట్టణ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వెంకటరమణయ్య, రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ కె. నాగముని, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ విజయరామరాజు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయారు. శ్రీ యస్. మొహిద్దీన్ పీరా సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి సమావేశ ప్రాధాన్యతను వివరించారు.

విజయరామరాజు ప్రసంగిస్తూ, సమ్మె అనంతర పరిస్థితులను వివరించి, గతంలో ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు జరిపించుకునే నిమిత్తం శాసన సభ్యుల వద్దకు వెళ్ళి వివరించుట, మెమొరాండాలపై సంతకాల సేకరణ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాపితంగా అధికార్లను కలుసుకోడం వగైరా సమస్యలను చేపట్టినట్లు ఆయన చెప్పారు.

సంఘ నిర్మాణాన్ని పటిష్టపరచటం చేసుకోవాలని శ్రీ నాగముని ఉద్బోధించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటరమణయ్యను పట్టణ సంఘం తరపున సన్మానించారు.

ఇటీవల పెరిగిన డి. ఎ. రు. 1/- లు (ఒక నెల మొత్తం) సంఘానికి విరాళంగా యివ్వాలని తీర్మానించారు.

కడపసమితి ఉపాధ్యాయుల రాయబారం

రాష్ట్ర ఫెడరేషన్ ఆదేశానుసారం కడపసమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన యీనెల 2 వ తేదీన ఉపాధ్యాయ ప్రతినిధివర్గం బి. డి. వో వద్దకు రాయబారంవెళ్ళి ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై మెమొరాండం సమర్పించారు.

ప్రతినిధివర్గంలో ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జె. రామన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. బాలసుబ్బారాయుడు, రాష్ట్ర ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

చింతలపూడి సమితిలో

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి సమితి ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకత్వాన బి. డి. వో వద్దకు యీ నెల 6వ తేదీన రాయబారం వెళ్ళి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించ వలసిందిగా కోరుతూ మెమొరాండం సమర్పించారు.

రాయబార వర్గానికి జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ డి నారాయణమూర్తి నాయకత్వం వహించారు. ప్రదేశ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ టి. మిషక్, సమితి ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ జి. గాబ్రియేల్, శ్రీ యం. సువర్ణరావు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం

చింతలపూడి సమితి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం శ్రీ డి. నారాయణమూర్తి అధ్యక్షతన ఈ నెల 6 వ తేదీన జరిగింది. సమ్మె అనంతర పరిస్థితిపై నారాయణమూర్తి వివరించారు. సమితి అధ్యక్ష కార్యదర్శులు వివిధ కార్యకర్తలకు పని విభజన చేసి, బాధ్యతలు అప్పగించారు.

పోడూరు సమితి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు సమితి ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఆగస్టు నెల 22 వ తేదీన శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ ఆర్. సూర్యనారాయణరాజు ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికను, జమాఖర్చులను ఆమోదించారు. ప్రతి పాఠశాలకు ఒక ఉపాధ్యాయవాణి కట్టించాలనీ, ఉపాధ్యాయులందర్నీ సభ్యులుగా చేర్చాలనీ తీర్మానించారు.

జె. సి. ఇ. నుండి శ్రీ సింగరాజు రాజీనామా యివ్వడం. జిల్లా కార్యదర్శి శ్రీ పిల్లా సుబ్బారావు సమ్మెకాలంలో జీతం తీసుకోడం జె. సి. ఇ. నిష్క్రియత, ప్రతిష్ఠకు నష్టకరంగా తయారైందని సమావేశం అభిప్రాయం తెలియజేసింది.

తిరుపతి మృతవీరుల నిమిత్తం ఒక్కొక్కరి వద్దనుండి రూపాయిచొప్పున విరాళాలు వసూలుచేసి జె. సి. ఇ. కన్వీనరుకు పంపాలని తీర్మానించారు.

పశ్చిమ గోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం

పశ్చిమ గోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఆగస్టు 9 న తేదీన ఏలూరులో శ్రీ డి. నారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది.

ప్రధాన కార్యదర్శి నివేదికను ఆమోదించిన అనంతరం. సభ్యత్వం, ఉపాధ్యాయవాణి చందాలపై కార్యక్రమం తయారు చేశారు.

సెప్టెంబరు నెలలో వివిధసమితుల, పట్టణ ఫెడరేషన్ల సమావేశాలు జరుపాలనీ, జిల్లా సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆ సమావేశాలలో పాల్గొనాలని నిర్ణయించారు.

శ్రీ టి. మిషక్‌పై ఏలూరు మున్సిపాలిటీ కక్ష సాధింపు దృష్ట్యా. తీసుకున్న చర్యను ఖండించారు.

సమ్మె కాలం జీతాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వును వెంటనే అమలు చేయాలని ఏలూరు మున్సిపాలిటీకి, పట్టణ ఫెడరేషన్‌కు మధ్య 1970 నవంబరు 6 వ తేదీన జిల్లా కలెక్టరు సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని అమలు జరపాలనీ, సీనియారిటీ అమలు, ప్రమోషన్ ట్రాన్సుఫర్ల నిలుపుదల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ఉత్తరువు లివ్వాలని కోరుతూ తీర్మానించారు.

మూడువేల సభ్యత్వం, ఉపాధ్యాయవాణికి 200 చందాలు కట్టించాలనీ నిర్ణయించారు.

గన్నవరం సమితి ఫెడరేషన్ కార్యదర్శి ప్రకటన

కృష్ణాజిల్లా గన్నవరం సమితిలో కంటింజెన్సీ ఫండు లేని కారణంగా తమ పాఠశాలలో పనిచేస్తున్న కంటింజెంట్లకు గత 5 నెలలుగా ఆయా స్కూళ్ళ మేనేజిమెంట్లు జీతాలు యివ్వడంలేదు.

ఆదే విధంగా ప్రాథమికోన్నత పాఠశాలలలోని హిందీ పండితులకు కూడా జీతాలు యివ్వటంలేదు.

ప్రభుత్వం, విద్యాశాఖాధికారులు ఫండు రిలీజీచేసి, వారికి వెంటనే జీతాలు యివ్వవలసిందిగా గన్నవరం సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ యస్. నాగలింగం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

హరిజనులు సాగుచేస్తున్న భూమి కాజేతకు భూస్వాముల యత్నం

పల్నాడు తాలూకా చింతపల్లిలో సాగుదార్లకు కమ్యూనిస్టుపార్టీ అండదండలు

జూలకల్లు, సెప్టెంబరు 9

నాగార్జునసాగర్, కుడి కాల్వ మాచర్ల సబ్‌డివిజన్‌లోని జూలకల్లు చింతపల్లి మధ్య నున్న పి. డబ్ల్యు. డి పోరంబోకు భూమిని కష్టించి సాగుచేస్తున్న హరిజనులను ఆ భూములనుండి వెళ్ళగొట్టి, తమస్వాధీనం చేసుకునేందుకై భూస్వాములు అనేక విధాల బెదిరింపులతో సాగుదార్లపై వత్తిడి ప్రారంభించారు.

చింతపల్లి గ్రామానికి చెందిన భూస్వామి శ్రీ గమిడి కిష్టయ్య నాయకత్వాన కొందరు ధనిక రైతులు హరిజన సాగుదార్లను భూములను వదిలిపెట్టవలసిందనీ, లేకపోతే పైర్లను పశువులతో మేపించి నాశనం చేస్తామని, తమకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మద్దతున్నదనీ బెదిరిస్తున్నారు.

గతంలోకుడికాల్వ నిర్మాణానికై మట్టిని తీయటం కొరకు ప్రభుత్వం ఈ భూమిని స్వాధీనం చేసుకొని, ఆ భూ కామందులకు డబ్బు చెల్లించటం, మట్టి తీయగా మిగిలిన భూమిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సహాయంతో కాజేసేందుకు చింతపల్లి గ్రామ భూస్వామి శ్రీ గమిడి కిష్టయ్య ప్రయత్నించటం,దాన్ని సాగుదార్లు ప్రతిఘటించటం గురించి విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

కానీ పై భూమిని శ్రీ గమిడి కిష్టయ్య కాజేసేందుకు శక్తి చాలక ఆ భూమిని ప్రభుత్వానికి స్వాధీనపరచి నష్ట పరిహారంగా డబ్బు తీసుకున్న ధనిక రైతులను కూడగట్టి "ఆ భూములు మళ్ళీ మీకు యిప్పిస్తాను. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మనవాడు. ఆయన బదిలీ కాకముందే సాగుదార్లను వెళ్ళగొట్టి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని" సాగుదార్లపైకి పురిగొల్పి పంపారు.

ఆయా ధనిక రైతులు హరిజన సాగుదార్ల యిళ్ళకుపోయి పై విధంగా బెదిరించారు. దానిపై ఆ భూమి సాగుచేసే హక్కు మాకున్నదని హరిజనులు సమాధానమిచ్చారు.

సాగుదార్ల కోర్కెపై చింతపల్లి గ్రామానికి వెళ్ళిన పల్నాడు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ దరువు ఏసుకు పై విషయాలన్నీ చెప్పితమఆందోళనవ్యక్తంచేశారు. సాగుదార్లంతా ఏకంగా నిలిచి, తమహక్కుల సాధనకు దీక్ష వహించాలనీ, అందుకు కమ్యూనిస్టు పార్టీ అండదండలు పూర్తిగా వుంటాయనీ ఆయన హామీ యిచ్చారు.

త్వరలో సాగుదార్ల సమావేశం జరిపి అందుకు కృషి చేస్తానని చెప్పారు.

ప్రతి పంచాయతీకి చౌక డిపో ఆవశ్యకత

గన్నవరం బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ తీర్మానం

గన్నవరం, సెప్టెంబరు 9

ప్రతి పంచాయతీ ఏరియాలో ఒక చౌక డిపో నెలకొల్పాలని గన్నవరం బ్లాకు కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

కృష్ణాజిల్లా గన్నవరం బ్లాకు కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 7 వ తేదీ గన్నవరంలో జరిగింది శ్రీ యజ్ఞవరపు అప్పారావు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం నెలకొల్పిన డిపోలలో రోజు రెండు బస్తాల మాత్రం బియ్యం యిస్తున్నారు. అవి ఏమాత్రం సరిపోవు గనుక ఐదు బస్తాలకు కోటా పెంచాలని మరో తీర్మానంచేశారు. ఈ చర్యలు గైకొనక పోతే కలిగే విషపరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సివుంటుందని తీర్మానం హెచ్చరించింది.

మెట్ట ప్రాంతాలలో కరువుపనులు కల్పించాలని యింకొక తీర్మానంలో కోరారు.

విచక్షణా రహితంగా టీచర్ల బదిలీలు

బుచ్చిరెడ్డిపాలెం సమితిలో

కావలి, సెప్టెంబరు 9

నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం సమితిలో ఆగస్టు నెలనుండి యింతవరకు సుమారు 100 మంది ఉపాధ్యాయులను బదిలీచేశారు, ఇంకా బదిలీలు జరుగుతూనే వున్నాయి.

కొందరు ఉపాధ్యాయులను ఎంతో దూర ప్రాంతాలకు బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎం రాధాకృష్ణయ్యను మినగల్లు నుండి 30 మైళ్ళ దూరం [illegible] పాళెం బదిలీ చేశారు. శ్రీ పాములూరు వెంకట సుబ్బయ్యను బుచ్చినుండి దగదర్తి. శ్రీ ఎం. మల్లికార్జున రాజును బుచ్చిరెడ్డిపాలెం నుండి మర్రిపాడు బదిలీ చేశారు, ఇటువంటి బదిలీలు యింకా ఎన్నో జరిగాయి, ప్రస్తుతమున్న బి.డి.ఓ. వచ్చిన ఒక నెలలోగానే యీ బదిలీలు జరిగాయి. నెల్లూరు కలెక్టర్ వెంటనే విచారణ జరిపి, న్యాయం కలిగించవలసిందిగా నెల్లూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్. సుందరరావు విజ్ఞప్తి చేశారు.

పట్టుబడ్డ కారు - అంతుచిక్కని రహస్యం

[శ్రీ దిలీప్‌ఘోష్ ముఖర్జీ]

కలకత్తా, సెప్టెంబరు 8

పశ్చిమ బెంగాల్ పోలీసు శాఖకు చెందిన ఎ. యస్. ఐ. ని కత్తితో పొడిచిన నేరానికి మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు ముగ్గుర్ని ఆగస్టు 26 అర్ధరాత్రి అరెస్టు చేశారు.

పోలీసు వార్త ప్రకారం ఈ ముగ్గురు రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఢిల్లీ రోడ్డు వెంట కలకత్తా దిశగా కారులో వెళుతున్నారు. అసాధారణ వేగంతో కారు నడపడం పోలీసులకు అనుమానం కలిగించింది. హుగ్లీ జిల్లా, దన్‌కుని సమీపంలోని చెక్‌పోస్టువద్ద పోలీసులు కారును ఆపు చేశారు. కారులోని ముగ్గురూ గబగబా కారు దిగివచ్చి డ్యూటీలో వున్న ఎ. ఎస్. ఐ. ని కత్తితో పొడిచి, పరుగెత్తడానికి ప్రయత్నించారు.

అయితే మరో పోలీసు బృందం వారిని చుట్టుముట్టి అరెస్టు చేసింది. అరెస్టు అయిన వ్యక్తులు పోలీసులకు యిచ్చిన స్టేటుమెంటులో తాము మార్క్సిస్టుపార్టీ సభ్యులమని తెలిపారు. ఆ కారు రాష్ట్ర మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి ప్రమోద్ దాస్ గుప్తాకు చెందినదని పోలీసులు పేర్కొన్నారు.

ప్రజలపై దాడిచేసి, హత్యలు చేయటంలో పాల్గొనడం మార్క్సిస్టుపార్టీ సభ్యులకు కొత్తేమీ కాదు. ఈ కేసులో అర్థంకాని విషయ మేమిటంటే, మార్క్సిస్టుపార్టీ ప్రకటనలు, పోలీసుల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వుండటం. ఎవరో ఒకరు ఏదో దాచడానికి ప్రయత్నిస్తున్నా రన్నది స్పష్టమవుతున్నది.

కలకత్తా దినపత్రిక జుగాంతర్ ఆగస్టు 27, 28 తేదీలలో, హుగ్లీ జిల్లా ఎస్. పి. ఇలా చెప్పినట్లు ప్రకటించింది.

1. కారును తీసుకెళ్ళడానికి ఎవరూ రాలేదు.

2. కారు కన్పించడంలేదని శ్రీ ప్రమోద్ దాస్ గుప్తాగాని, ఆయనఏజెంటు మరెవరూ గాని ఫిర్యాదు దాఖలుచేయలేదు

3. బర్ద్వాన్‌లో ఎక్కడో ఏదో నేరం చేసిన తర్వాత ఆ కారు వస్తున్నట్లుపోలీసులు అనుమానించారు.

మార్క్సిస్టుపార్టీ పత్రిక గణశక్తి ఆగస్టు 28 న ప్రకటించిన వార్త ఇలావుంది.

(1) పార్టీ నాయకుడు బినయ్‌చౌదరిని అసన్‌సోల్‌లో దించిన తర్వాత కారు కలకత్తా తిరిగి వస్తున్నది.

2. 26 సాయంత్రానికి కారు తిరిగి రానందున పార్టీ నాయకులు పోలీసులను విచారించడం ప్రారంభించారు.

రాష్ట్ర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ సరోజ్‌ముఖర్జీ ఆగస్టు 26 న ఢిల్లీ నుండి తిరిగి రాగానే కారును విచారించడాన్ని కొనసాగించారు. అతి వేగంగా కారును నడుపుతున్నందుకు (ఎ. యస్. ఐ. ని కత్తితోపొడిచినందుకుకాదు) కారును, కారులోని వారిని అరెస్టు చేసినట్లు ఆగస్టు 27 ఉదయం పోలీసు ఐ. జి ఆయనకు చెప్పారు

ఆగస్టు 28 న పోలీసు ఐ. జి. పత్రికల వారికి ఇలా చెప్పారు.

1. కారు ఎవరిదో నాకు ఖచ్చితంగా తెలియదు.

2. ఎ. ఎస్. ఐ ని కత్తితో పొడిచినందుకుగాను కారులోని వారు అరెస్టు చేయబడ్డారు.

3. అరెస్టు చేయబడిన వారు ఏదైనా రాజకీయ పార్టీకి చెందిన వారో, కాదో, నాకు తెలియదు.

4. కారును స్వాధీనం చేసుకోవడానికి ఒకటి లేదా రెండు రోజుల ముందుగా మార్క్సిస్టు నాయకుడు శ్రీ సరోజ్ ముఖర్జీ, ఆ నెంబరు గల కారు కన్పించడములేదని ఫోన్ ద్వారా నాకు తెలియజేశారు.

హుగ్లీ ఎస్పి (జుగాంతర్ వార్త ప్రకారం), గణశక్తి, ఐ. జి. ల ప్రకటనలను పోల్చిచూస్తే అనేక ప్రశ్నలు ఎదురౌతాయి.

1. గణశక్తి వార్త ప్రకారం, కారు ఆగస్టు 25 సాయంత్రం అసన్‌సోల్ నుండి తిరిగి వస్తున్నది. ఆగస్టు 26 న 1 గంట (25 వ రాత్రి 12 గంటల తర్వాత) పోలీసులు మార్గమధ్యంలో దాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరైతే ఐ. జి. చెప్పినట్లుగా, ఆగస్టు 26 కు ముందే అంటే కారు పట్టుబడక ముందే శ్రీ సరోజ్‌ముఖర్జీ కారు కన్పించడంలేదని ఎలా ఫిర్యాదు చేయగలరు?

2. గణశక్తి వార్త ప్రకారం శ్రీ సరోజ్‌ముఖర్జీ ఆగస్టు 26 న ఢిల్లీ నుండి కలకత్తా తిరిగి వచ్చారు. అటువంటప్పుడు ఆయన ఢిల్లీ నుండే ఐ. జి. కి టెలిఫోన్ చేశారా? అలా అయితే ఎందుకు?

3. ఎ. ఎస్. ఐ. ని కత్తితో పొడిచిన నేరంపై కారులోనివారిని అరెస్టు చేశామని హుగ్లీ ఎస్. పి. జుగాంతర్‌కు అప్పటికే చెప్పివుండగా, గణశక్తి ప్రకటించినట్లుగా వారిని కారును వేగంగా నడిపిన నేరానికి అరెస్టు చేసినట్లు ఐ జి. శ్రీసరోజ్‌ముఖర్జీకి చెప్పారా?

4. కారు ప్రమోద్‌దాస్‌గుప్తాకు చెందినదని, అరెస్టు చేయబడినవారు తాము మార్క్సిస్టుపార్టీ సభ్యులమని చెప్పుకుంటున్నారని జిల్లా పోలీసు అప్పటికే పత్రికల వారికి చెప్పి వున్నా, ఈ కారు ఎవరిదో తనకు తెలియదని, అరెస్టు చేయబడినవారుఏదైనా రాజకీయపార్టీకి చెందిన వారో, కాదో తనకు తెలియదని ఐ జి ఆగస్టు 28 పత్రికల వారికి ఎలా చెప్పారు?

ఈ మూడు ప్రకటనలలోని గందరగోళం తప్పనిసరిగా అనుమానానికిస్థానం కల్పిస్తున్నది. అంతకుమించి, ఈ కారుకు ఏదో నేరంతో సంబంధమున్నదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఒకరినేరాన్ని కప్పిపుచ్చడానికి మరొకరు ప్రయత్నిస్తున్నారా? (న్యూఏజ్ నుండి)

శ్రీ పార్థసారథి నిరాహారదీక్ష 3 వ రోజు చేరిక

హైదరాబాద్, సెప్టెంబరు 9

తాత్కాలిక, క్యాజువల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, సమ్మె కాలానికి వేతనాలివ్వాలని డిమాండ్ చేస్తూ ప్రాగాటూల్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ పార్థసారథి ప్రారంభించిన నిరవధిక నిరాహారదీక్ష నేడు మూడవ రోజులో ప్రవేశించింది.

హైదరాబాద్ సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఎ. రజాక్ నేడొక ప్రకటనచేస్తూ, ఈ సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు జోక్యం చేసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిటీలోని ట్రేడ్ యూనియన్‌లన్నీ ప్రాగాటూల్స్ కార్మికుల పోరాటాన్ని బలపరుస్తున్నాయని హామీ యిచ్చారు.

ఈ సమస్యలను వెంటనే పరిష్కరించక పోతే నగరంలో పరిస్థితి విషమిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించటానికి దారితీసిన యాజమాన్య కార్మిక వ్యతిరేకవిధానాలను శ్రీ రజాక్ ఖండించారు.

తొలి వార్తలు

హైదరాబాద్, సెప్టెంబరు 8

సికిందరాబాద్‌లోని ప్రాగాటూల్స్ కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ఎదుట ప్రాగాటూల్స్ కంపెనీ ఉద్యోగులు సెప్టెంబరు 7 నుంచి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

అంతకుముందు కూకట్‌పల్లి వద్ద జరిగిన సమావేశంలో ప్రాగాటూల్స్ ఉద్యోగుల నుద్దేశించి ప్రసంగిస్తూ - ఆ ఉద్యోగులు నిరవధిక నిరాహారదీక్షచేయుటానికి తీసుకొన్న నిర్ణయం న్యాయసమ్మతమైనదేనని సి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రజాక్ ప్రసంగించారు.

గత నెలలో కూడా ప్రాగాటూల్స్ ఉద్యోగులు సమ్మె నిర్వహించారని, సమ్మెలో 99 శాతం ఉద్యోగులు పాల్గొన్నారని, సమ్మె ద్వారా కొన్ని డిమాండ్లు సాధించారని ఆయన చెప్పారు, అయితే సమ్మెకాలానికి వేతనాలు మినహాయించారని, తత్ఫలితంగా యూనియన్, మేనేజ్‌మెంట్ మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయని శ్రీ రజాక్ అన్నారు. వారిమధ్య సత్సంబంధాలు నెలకొల్పబడాలంటే, మినహాయించిన వేతనాలను ఆ ఉద్యోగులకు తిరిగి చెల్లించాలని ఆయన ప్రాగాటూల్స్ మేనేజిమెంటుకు విజ్ఞప్తి చేశారు.

ప్రాగాటూల్స్ యాజమాన్యం ఇలాగే కార్మికవ్యతిరేక విధానాలను కొనసాగిస్తేనూ కార్మిక చట్టాలను, ఒప్పందాలను ఉల్లంఘిస్తేనూ పరిశ్రమకేకాక మొత్తం దేశానికే ప్రమాదం వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు.

తమ డిమాండ్లు సాధించేందుకు ప్రాగాటూల్స్ ఉద్యోగులు సమైక్యంగా పోరాడవలసిందిగా యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ గంగయ్య విజ్ఞప్తి చేశారు.

శాసనమండలిలో ప్రతిపక్షం వాకౌట్

నాగపూర్, సెప్టెంబరు 8

మహారాష్ట్ర శాసనమండలిలో నేడు మొత్తం ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేశారు. సోమవారంనాడు షోలాపూర్‌జిల్లా గ్రామంలో అన్నార్తులపై జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలన్న డిమాండును ప్రభుత్వం తిరస్కరించడాన్ని నిరసిస్తూ ప్రతిపక్షాలు ఈ వాకౌట్ జరిపాయి

ఈ విషయంపై ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై మంత్రి యిచ్చిన సమాధానం అత్యంత అసంతృప్తికరంగా వుందని, అబద్ధాలతో కూడివుందని సభ్యులు నిరసన తెలిపారు.

ప్రదర్శకులపై పోలీసు దౌర్జన్యాలను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా ఖండించారు.

తమకు పనులుకల్పించాల్సిందిగా డిమాండ్ చేసినవారికి యిచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది.

వాయిదా తీర్మానంపై రెండున్నర గంటలపాటు చర్చ జరిగింది. ఆ సమయంలో ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యుల మధ్య చాలా ఆవేశపూరితమైన వాద ప్రతివాదాలు జరిగాయి. శ్రీ హాండే చేసిన కొన్ని వ్యాఖ్యల పట్ల హోం స్టేట్ మంత్రి అభ్యంతరం తెలుపగా ఆ పదాలను రికార్డు నుండి తొలగించడం జరిగింది.

అంతకుముందు మంత్రి సమాధానమిస్తూ షోలాపూర్ జిల్లా వైరాగ్ గ్రామంలో జరిగిన ప్రదర్శనపై పోలీసు కాల్పులలో ఒక మహిళతోసహా ఆరుగురు మరణించారని 54 మందికి బులెట్‌గాయాలు తగిలాయని ఒప్పుకున్నారు.

మహోజ్జ్వల భవితకై యువతకు పిలుపు

(1 వ పేజీ తరువాయి)

లేకుండా ప్రోత్సాహాన్నిచ్చాయి.

విముక్తి పోరాటాలకు సోషలిస్టు దేశాల తోడ్పాటు

ఇందుకు భిన్నంగా ప్రపంచ సోషలిస్టు దేశాలకు నాయకత్వం వహిస్తున్న సోవియట్ యూనియన్ శాంతికి, శాంతియుతసహజీవనానికి కట్టుబడి వున్నది. జాతీయ విముక్తి పోరాటాలను, ప్రజాస్వామ్యాన్ని ఎల్లప్పుడు బలపరుస్తూ వస్తున్నది. సామ్రాజ్యవాదుల పెట్టుబడిదారీ దాడిని తట్టుకునేందుకు, ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు ఈ దేశాలకు సోవియట్ యూనియన్ సహాయం చేస్తున్నది. ఆదేశాల జాతీయ స్వాతంత్ర్యం, స్వేచ్ఛలను కాపాడేందుకు తోడ్పాటు ఇస్తున్నది.

సోషలిజంస్థాపించి పయనిస్తున్న దేశాలు నూతన సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థను సృష్టించాయి. యీ వ్యవస్థలో ఒక మానవుని మరొక మానవుడు దోచుకొనడానికి శాశ్వతంగా స్వస్తి చెప్పారు.

వేతన దాస్యం నుండి కార్మికులు విముక్తి చేయబడ్డారు, మహిళలు విమోచన పొందారు, అన్ని ఉత్పత్తి సాధనాలు సమాజపరం చేయబడ్డాయి, ఆ విధంగా నిరుద్యోగం, దారిద్ర్యం పేరు వినపడని నూతన సమాజం సృష్టించబడింది. నిరక్షరాస్యత నిర్మూలించబడింది. సోషలిజం ఈ విధంగా నూతన సమాజ జీవనాన్ని, మానవుడిని సృష్టించింది

భారత్‌కు సహాయం

సోవియట్ యూనియన్, సోషలిస్టుదేశాలు ఎల్లప్పుడు భారతదేశానికి మిత్రదేశాలుగానే వుంటూవచ్చాయి. భారతదేశం సమస్యలకు మొట్టమొదటితోడ్పాటు సోషలిస్టుదేశాలనుండి వచ్చింది. అది కాశ్మీర్ సమస్య కావచ్చు, గోవా విముక్తి కావచ్చు, లేక పాకిస్తాన్ సైనికముఠా బెదిరింపు లేక బంగ్లాదేశ్ సమస్య కావచ్చు,

భారతదేశానికి స్వావలంబన గల రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయుటంలోను, మన ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధంగా అభివృద్ధి చెందటానికి పునాది వేయటంలోను సోషలిస్టు దేశాలే నిస్వార్థ సహాయాన్ని, సౌహార్ద్ర తోడ్పాటును అందజేశాయి. 55 కోట్ల జనాభా గల భారతదేశం నాలుగుబాటల కూడలిలో వున్నది. ప్రస్తుతం ఏ బాట అనుసరించాలి అని అది ఆలోచిస్తున్నది.

దేశంలో సంక్షోభం

24 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం గతంలో ఎన్నడులేని రూపంలో నిరుద్యోగం, దారిద్ర్యం, ఆర్థిక అసమానాతలను దేశం ఎదుర్కొంటున్నది. గుత్తాధిపతులు ఒకవైపు శక్తివంతమైన సామ్రాజ్యాలను నిర్మించుకుంటూ వుండగా మరొవైపు సామాన్య మానవుడు దిక్కారిఅవుతున్నాడు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిజవేతనాలు పడిపోవడం, ధరలు పెరిగిపోవడం మొదలయినవి. సామాన్య మానవుని జీవితాన్ని మరింత దుర్భరం చేస్తున్నాయి. విద్యా వ్యవస్థ యింకా వెనుకబడి, కాలం చెల్లిన రూపంలో వున్నది. అక్షరాస్యులు, నిరక్షరాస్యుల మధ్య అగాధం పెరిగింది. ఒక దృక్పథంతో సరైన విధానం లేకపోవటం వలన సాంస్కృతిక రంగంకూడాస్తంభించిపోయింది.

విచ్ఛిన్నకశక్తుల ప్రమాదం

విచ్ఛిన్నకరమైన, [illegible] పుట్టించే మత, కుల, ప్రాంతీయ దురభిమానాలు తరచుగా దేశ ఐక్యతకే ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయి. వీటి వలన స్వాతంత్ర్యానంతర తరానికి చెందిన యువకులు, యువతులు నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు.

భారతదేశంలో పెట్టుబడిదారీ ఆర్థికాభివృద్ధి పంథా విఫలం కావటం వలననే ఇవన్నీ జరిగాయి. ఈ వైఫల్యం దేశాన్ని, ప్రజలను ఒక కూడలికి తీసుకువెళ్ళాయి. ప్రస్తుతం అనుసరించవలసిన మార్గం కొరకు వెతుకుతున్నాం.

భారతదేశంలోని అభివృద్ధి నిరోధకులు యిందుకు చూపే మార్గం ఏమిటంటే కాలాన్ని మళ్ళీ వెనక్కి మళ్ళించి, అభివృద్ధి నిరోధక శక్తులందరి సహాయంతో ప్రతిఘాత విప్లవాన్ని చేపట్టాలని. అయితే యిది భారతదేశంలోని ప్రజలకు పూర్తిగా ఆమోదయోగ్యం కానిది. గతసార్వత్రిక ఎన్నికలలోనే ప్రజలు స్పష్టంగా యీ విషయాన్ని తెలియ చేశారు.

మార్క్సిస్టుపార్టీ విచ్ఛిన్నకర విధానం

అమెరికా సామ్రాజ్యవాదులపట్ల చైనా ఇటీవలి చేపట్టిన రాజకీయ గడసాము విధానము, బంగ్లాదేశ్ వీరోచిత పోరాటంపట్ల అనుసరించిన వైఖరి మార్క్సిస్టుపార్టీ, నక్సలైట్ల రాజకీయ, సిద్ధాంత అవగాహననే కదిలించివేసింది. దేశంలోని అంతరంగికవ్యవహారాల పట్ల వారు తీసుకున్న విధానాలు, విచ్ఛిన్నకరమైనవని ఎప్పుడో రుజువయ్యాయి. వారి విధానాలు వామపక్ష ప్రజాతంత్ర ఐక్యతను విచ్ఛిన్నంచేసి బలహీనపరచేందుకు మాత్రమే సహాయపడతాయి. యీ విషయం బెంగాల్, కేరళ అనుభవాలు రుజువుచేశాయి.

ప్రభుత్వ రాజీ ధోరణి

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వానవున్న కాంగ్రెసు సోషలిజం గురించి ఎన్ని కబుర్లు చెప్పినా, అది బూర్జువావర్గ ప్రయోజనాలుగల పార్టీగానేవున్నది. పార్టీలో యింకా స్వార్థపర వర్గాలు వున్నాయి; ప్రగతిశీల, ప్రజాతంత్ర వర్గాలుకూడ పార్టీలో వున్నాయి.

ప్రభుత్వం కొన్ని ప్రగతిశీల చర్యలను తీసుకొనేందుకు ప్రయత్నిస్తున్నది. యీ చర్యలు సోషలిజం దిశగా తీసుకున్నవని ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ ప్రచారం గందరగోళాన్ని సృష్టిస్తున్నది.

ఒక-వైపు ప్రగతిశీల చర్యలు తీసుకుంటూనే మరో వైపు యిటీవల కాలంలోనే అనేక సార్లు గుత్తాధిపతుల ప్రయోజనాలతో కాంగ్రెస్ రాజీపడిన విషయాన్ని గుర్తించడంలో మనం ఏమరుపాటు ప్రదర్శించరాదు, అటువంటి స్వభావంతో, ఏ సిద్ధాంతానికి కట్టుబడని పార్టీ దేశాన్ని సోషలిజం వైపు తీసుకొని వెళ్ళలేదనేది స్పష్టం.

ఈ సందర్భంలో మన దేశంలో సోషలిస్టు పరివర్తన సాధించేందుకు దేశంముందు వుంచిన విప్లవాత్మక కార్యక్రమం కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమమే.

ప్రత్యామ్నాయ కార్యక్రమం

సామ్రాజ్యవాదం, గుత్తాధిపత్యం, ఫ్యూడలిజాలకు వ్యతిరేకంగా భారత దేశంలోని అన్ని శక్తులతో శ్రామిక ప్రజల విశాల ఐక్యతను సాధించవచ్చునని కమ్యూనిస్టు పార్టీ తెలియజేస్తున్నది. బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమాల పరిపుష్టితో వచ్చే ఐక్యతద్వారానే కాంగ్రెసు లోపల, వెలుపలవున్న సకల వామపక్ష, ప్రజాతంత్ర ప్రగతిశీల శక్తుల జాతీయ ప్రజాతంత్ర సంఘటన ఆవిర్భవిస్తుందని స్పష్టం చేస్తున్నది. సోషలిజం, కమ్యూనిజం దిశగా దేశాన్ని తీసుకువెళ్ళే జాతీయ ప్రజాతంత్ర విప్లవ లక్ష్యాన్ని సాధించేందుకు కమ్యూనిస్టుపార్టీ బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుంది. అన్ని వర్గాల కోర్కెల ప్రాతిపదికపై కమ్యూనిస్టుపార్టీ ఈ ఉద్యమాలను నిర్వహిస్తుంది, మహోజ్జ్వలమైన భవిష్యత్తు కొరకు పార్టీ యీ పోరాటాలను నడుపుతుంది.

ఎర్రజెండా క్రింద సమీకృతమై, పార్టీలోకి రావలసిందిగా యువకులకు కమ్యూనిస్టుపార్టీ పిలుపిస్తున్నది. సోషలిజం, కమ్యూనిజం విప్లవ లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోయేందుకు కమ్యూనిస్టుపార్టీలో చేరవలసిందిగాయువకులకు పిలుపిస్తున్నాము.

హైదరాబాద్, సెప్టెంబరు 8

24 వ రాజ్యాంగ సవరణ బిల్లుకు తన ఆమోదాన్ని తెలియజేస్తున్న తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాజకీయ పరిష్కారమార్గం

జార్జిటౌన్ (గయానా), సెప్టెంబరు 9

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనే విషయంలో గయానా, తదితర దేశాలు తమ పలుకుబడిని ఉపయోగించగలవని భారతదేశం ఆశిస్తున్నదని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి పంత్ నిన్న యిక్కడ అన్నారు.

శ్రీ పంత్ పత్రికల వారితో మాట్లాడుతూ తూర్పు బెంగాల్ ప్రజాప్రతినిధులకు ఆమోదయోగ్యమైన రాజకీయ పరిష్కారం మొక్కటే సమస్యను పరిష్కరించగలదని అన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, అవనిగడ్డ

టెండరు నోటీసు

Roc No.543/71 తేదీ 6-9-71

కృష్ణాజిల్లా అవనిగడ్డ పంచాయతీకి సంబంధించిన యీ దిగువ పనిచేయుటకు, ఆయిల్ సప్లయిచేయుటకు సీల్డు టెండరు 21-9-71 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అధికారమియ్యబడినవారిచేగాని స్వీకరించబడి ఆదేరోజు సాయంత్రం అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

		ఎస్టిమేటు	డిపాజిటు
1.	బందిలాయి చెర్వులో రీడింగురూము రిపేర్లు చేయుట	రు. 2,500.00	125.00
2.	మటేరియల్ B. Oil 300 లీటర్లు సప్లయి చేయుట	—	...

(సం.) జి. గంగారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయతి, అవనిగడ్డ.

పమిడిపాడు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

Roc No. 75/71 Dated 7-9-71

అద్దంకి తాలూకా పమిడిపాడు గ్రామ పంచాయతీ తాలూకా ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింద సంతకము చేయబడినవారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని ది 20-9-71 సాయంత్రం 4 గంటలవరకు తీసికొనబడును. టెండరు షరతులు తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

వ. నెం.	పని వివరం	ఎస్టిమేటు	డిపాజిట్టు
1)	జాగర్లమూడి సుబ్బారావు యింటి వద్దనుండి అరవపల్లి వెంకటేశ్వర్లు యింటివరకు రోడ్డు రిపేరు.	రు. 3200-00	రు. 160-00
2)	కూనంనేని రాములు యింటి వద్దనుండి గోపాలస్వామి గుడివరకు రోడ్డు రిపేరు.	రు. 3000-00	రు. 150-00
3)	పమిడిపాడు గ్రామములోని యితర చిన్న చిన్న గళ్ళిలు	రు. 3000-00	రు. 150-00
4)	క్రిష్ణంరాజువారి పాలెం మెయిన్ బజారు రిపేరు.	రు. 900-00	రు. 45-00

(సం.) సిహెచ్. కోటయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామ పంచాయతీ, పమిడిపాడు,
ఒంగోలు తాలూకా

రిక్షా కార్మిక నాయకుల నిరశనం కొనసాగింపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 8

నిన్న ప్రారంభించిన రిక్షా కార్మిక నాయకుల నిరాహారదీక్ష రెండో రోజు కొనసాగింది.

పట్టణంలో నిరాహారదీక్ష జరుగుతున్న మూడు కేంద్రాలకు, రిక్షా కార్మికులు, ఇతర కార్మికులు ఊరేగింపులుగావచ్చి నాయకుల్ని పరామర్శించి వెళ్ళారు.

కాశేశ్వరరావు మార్కెటు సెంటరులో మూడు రోజులపాటు నిరాహారదీక్ష జరుపుతున్న కార్మిక నాయకులకు తోడుగా రిక్షా కార్మికులు శ్రీ అడగల పైడిరావు, శ్రీ అలగాని సూర్యనారాయణ, శ్రీ గండబోయిన నరసింహులు ఈ రోజు నిరాహారదీక్ష జరిపారు.

ఏలూరురోడ్డు సెంటరులో కార్మికులు షేక్ లతీఫ్, శ్రీ బైకాని లింగయ్య, శ్రీ బట్టు రామచంద్రయ్య, శ్రీ రుత్తల పాపారావు, గాంధీనగరంసెంటరులో శ్రీ కాంద్రేకుల నూకరాజు, శ్రీ కురందాసు దేవుడు, శ్రీ ఇలకచర్ల సైదులు నిరాహారదీక్ష జరిపారు.

ఉదయం పాతబస్తీలోని అల్యూమినియం కార్మికులు రిక్షాకార్మికుల కోర్కెలను బలపరుస్తూ ప్రదర్శనలు జరిపారు.

తెనాలి రిక్షాకార్మికులయెడ సంఘీభావం

రిక్షా యజమానులు అద్దెలు పెంచినందుకు అసమ్మతిగా తెనాలి రిక్షా కార్మికులు జరుపుతున్న సమ్మె పోరాటాన్ని బలపరుస్తూ, ఆ కార్మికులయెడ సంఘీభావాన్ని ప్రకటిస్తూ, వెంటనే అధికారులు పరిష్కారానికి పూనుకొనాలని విజయవాడ సైకిల్ రిక్షా కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది.

గుంటూరు మున్సిపల్ కార్మిక నాయకుల నిరాహారదీక్ష

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, సెప్టెంబరు 9

గుంటూరు మున్సిపల్ వర్కర్సు యూనియన్ నాయకులు శ్రీయుతులు భూపతి వీరరాఘవులు, మానికల చెంచయ్యలు కార్మికుల కోర్కెల సాధనకై యీరోజు వుదయం నిరాహారదీక్ష ప్రారంభించారు.

మున్సిపల్ ఆఫీసుముందు ప్రత్యేకంగా నిర్మించిన శిబిరంలో నిరాహారదీక్ష 7-30 గంటలకు ప్రారంభమయింది.

నిరాహారదీక్షకు ముందు బ్రహ్మానందరెడ్డి స్టేడియంనుండి 700 మంది కార్మికులు నినాదాలిస్తూ మున్సిపల్ ఆఫీసుకు ఊరేగింపుతో వచ్చారు.

50 రోజుల సమ్మెకాలానికి, ఆగస్టు మాసాంతానికి జీతం చెల్లించాలని ఇంటి అద్దె, తాత్కాలిక భృతి, కరువుభత్యం యివ్వాలని ఇటీవల తొలగించిన తొమ్మిది మంది గ్యాంగ్ మజ్దూరీలను పనిలోకి తీసుకోవాలని కోరుతూ నిరాహారదీక్ష చేస్తున్నారు.

తెనాలి రిక్షా కార్మికులకు సంఘీభావం

తెనాలిలో 4 వ తేదీ నుండి జరుగుతున్న రిక్షా డ్రైవర్ల సమ్మెలో ప్రభుత్వ అధికార్లు జోక్యం చేసుకుని, రిక్షా డ్రైవర్ల కోర్కెలను అంగీకరిస్తూ సమ్మెను పరిష్కరించాలని గుంటూరు రిక్షా డ్రైవర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వి. కోటేశ్వరరావు, కె. రామచంద్రరావులు విజ్ఞప్తి చేశారు.

కార్మికుల కోర్కెలను పరిష్కరించటంలో తోడ్పడవలసిందిగా హోం మంత్రిని కోరుతూ టెలిగ్రామ్ కూడ పంపించారు.

ఉస్మానియా ఘటనలకు విద్యార్థి పరిషత్‌దే బాధ్యత

హైదరాబాద్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 8

ఇటీవల ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలో జరిగిన సంఘటనలపట్ల హైదరాబాద్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం నేడిక్కడ తమ విచారాన్ని వ్యక్తం చేసింది.

విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం ఇంకా ఇలా ప్రకటించింది.

ఆ సంఘటనలకు విద్యార్థి పరిషత్ వారే ప్రధాన బాధ్యత వహిస్తారు.

గాంధీ మెడికల్ కాలేజీ హాస్టల్‌లోని స్టూడెంట్స్ కాంగ్రెసు విద్యార్థులపైనా కొంతమందివామపక్ష విద్యార్థులపైనా విద్యార్థి పరిషత్‌కుచెందిన విద్యార్థులు హేయమైనగూండా చర్యలకు పాల్పడ్డారు.

ఇంజనీరింగ్ కాలేజీ వద్ద వైస్ ఛాన్సలర్‌పై దాడి చేసి, ఆయనను కొట్టి ఆయన ఆఫీసుకు నష్టం కలుగచేసింది కూడావిద్యార్థి పరిషత్‌కు చెందిన విద్యార్థులే.

ఈ ఘర్షణలతో ఎలాంటి సంబంధంలేని హైదరాబాద్ విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ భరద్వాజపైన కూడా నిష్కారణంగా దాడి చేసింది విద్యార్థి పరిషత్‌కు చెందిన విద్యార్థులే.

జనసంఘ్ తమ అర్ధ సైనిక సంస్థ అయిన ఆర్. ఎస్. ఎస్. ద్వారా విద్యార్థుల కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటున్నది. యూనివర్శిటీ ఆవరణలోనే ఆర్. ఎస్. ఎస్. రోజూ కవాతులు జరుపుతున్నది.

అక్కడ ఇలాంటి కవాతులను జరపడానికి అధికారులు ఎలా అనుమతించారని హైదరాబాద్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం ఆశ్చర్యం వ్యక్తం చేసింది.

బెనారస్ హిందూ యూనివర్శిటీ ఆవరణలో ఆర్. ఎస్. ఎస్. కవాతులు జరిపిన కారణంగానే అక్కడ గూండా చర్యలు జరగడం, ఫలితంగా ఆ యూనివర్శిటీని కొన్ని నెలల పాటు మూసివేయడం మొదలైన సంఘటనలను ఈ సందర్భంగా గమనించాలని కార్యవర్గం హెచ్చరించింది.

యూనివర్శిటీ ఆవరణలోగానీ, లేక తదితర విద్యాసంస్థల్లోగానీ అలాంటి కవాతులను అనుమతించరాదని కార్యవర్గం హెచ్చరించింది.

ప్రగతిశీల ప్రజాతంత్ర భావాలుగల విద్యార్థులందరూ సమైక్యమై పైవిషయాన్ని డిమాండ్ చేయాలని హైదరాబాద్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం కోరింది.

విద్యార్థి పరిషత్‌కు చెందిన విద్యార్థుల గూండా చర్యలవల్ల రెచ్చిపోయిన స్టూడెంట్ కాంగ్రెసు విద్యార్థులు కూడా వారిలాగే ప్రవర్తించారు.

వివిధ రాజకీయపార్టీల అభిప్రాయాలను గూర్చి విద్యార్థులు చర్చలుజరిపి అవగాహన చేసుకోవాలిగాని రాజకీయ పార్టీల భావాలను ప్రచారం చేయడానికి మాత్రం అనుమతించరాదు. రాజకీయ పార్టీల అభిప్రాయాలపై జరిగే చర్యలు గూండా చర్యలుగా, దాడులుగా పరిణమించడాన్ని అనుమతించరాదు.

విద్యార్థులు తమ రాజకీయ, సైద్ధాంతిక భావాలను చర్చలకు, వాదనలకు మాత్రమే పరిమితం చేసుకోవాలని, హింసాయుత పద్ధతులకు దిగవద్దని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

కాలేజీలు తిరిగితెరిచే సూచన

గత సోమవారం మూసివేసిన ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలోని కాలేజీలను తిరిగి సెప్టెంబరు 13 న ప్రారంభించవచ్చునని తెలుస్తున్నది.

యూనివర్శిటీ ప్రతినిధులు, విద్యార్థి ప్రతినిధులు, రాజకీయపార్టీల ప్రతినిధులు, విద్యాశాఖ ప్రతినిధులు ఇక్కడ సమావేశం జరిపిన ఫలితంగా ఆ కాలేజీలను తిరిగి ప్రారంభించే సూచనలు కనిపిస్తున్నాయని యు. ఎన్. ఐ విలేకరి తెలుపుతున్నాడు. హోంమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షతన నేడిక్కడ ఆ సమావేశం జరిగింది.

సెప్టెంబరు 13 న కాలేజీలను తిరిగి ప్రారంభించే విషయమై చర్చలు జరపడానికి విద్యార్థి ప్రతినిధులతో సమావేశం జరిపేందుకు నిర్ణయించడం జరిగిందని విద్యామంత్రి శ్రీ నరసింహారావు నేడిక్కడ విలేకరులతో అన్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, డి. పి. ఐ. లు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు.

ఈ రోజు హోం మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశం ముగిసినాక, మామూలు పరిస్థితులను నెలకొల్పడానికి చేసే కృషిలో విద్యార్థులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సంయుక్త ప్రకటనలో ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ నరసారెడ్డి, కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, టి. పి. యస్. నాయకులు శ్రీ పి. నరసింగరావు, జనసంఘ్ నాయకులు శ్రీ రామారావు, కాంగ్రెసు నాయకులు శ్రీ జయపాల్ రెడ్డి, శ్రీ వి. పి. రాఘవాచారి (నేషనల్ డెమాక్రట్స్) సంతకాలు చేశారు.

ఈజిప్ పార్లమెంటుకు ఎన్నికలు

సాదత్ ఉత్తర్వు

కైరో, సెప్టెంబరు 8

ఐక్య అరబ్ రిపబ్లిక్ పార్లమెంట్ (పీపుల్స్ కౌన్సిల్)కు అక్టోబరు 27 న ఎన్నికలు జరిపేందుకై అధ్యక్షుడు అన్వర్‌సాదత్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.

360 మందిసభ్యులుగల పీపుల్సుకౌన్సిల్‌ను రద్దుచేస్తూ ఆయన నేడుఉత్తర్వులుజారీచేశారు

పీపుల్స్ కౌన్సిల్ తిరిగి నవంబరు 11 న సమావేశం కాగలదని ఉత్తర్వులో పేర్కొనబడింది.

ప్రధాని ఫ్రాన్సు పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

ప్రధాని శ్రీమతి గాంధీ ఫ్రెంచ్ ప్రభుత్వ ఆహ్వానంపై నవంబరు 7 నుండి మూడు రోజులపాటు ఫ్రాన్స్‌లో పర్యటిస్తారు.

నాగపూర్ కాలేజీల బంద్

నాగపూర్, సెప్టెంబరు 9

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు యీ రోజు నాగపూర్ కాలేజీల బంద్ జరిగింది.

ఒక కాలేజీ విద్యార్థిని, ఒక చేనేత కార్మికురాలును కాల్చి చంపిన పోలీసుల చర్యకు నిరసనగా యీ బంద్ జరిగింది.

గత సోమవారం జరిగిన పోలీసు కాల్పుల్లో వీరిద్దరూ మృతి చెందారు.

స్వరణ్‌సింగ్ మద్రాసు రాక

మద్రాసు, సెప్టెంబరు 9

విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ రోజు మద్రాసు వచ్చారు. ఇక్కడ నుండి ఆయన కొలంబో వెళతారు.

సింహళ ప్రధాని శ్రీమతి బండారునాయకేతో చర్చలు జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(రహదార్లు భవనములు శాఖ)

చిట్ టెండరు నోటీసు

నెం. 1 తేది : 23-8-71

సీలు వేసిన టెండర్లు నమోదు కాబడిన 1, 2 మరియు 3 వ తరగతి కంట్రాక్టర్ల వద్ద నుండి పేరు పొందిన పర్మిట్ల నుండి ఈ క్రింద తెలుపబడిన పనికి లమ్-సమ్ కాంట్రాక్టు పద్ధతిపై రహదార్ల - భవనముల శాఖ, విశాఖపట్టణం సర్కిల్, విశాఖపట్టణం సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసునందు 5-10-71 మధ్యాహ్నము 3.00 గం|| వరకు తీసికొనబడును. మరియు అదే రోజున మధ్యాహ్నము 3.30 గం|| కు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ప్రథమ ధరావతు సొమ్ము	ధరావతు సొమ్ము ఎవరి ఎక్కౌంటుకు జమ కట్టవలసినది	టెండరు షెడ్యూల్సు ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	పని పూర్తిచేయు కాలము
1.	రామచంద్రపురమునుండి మొండెంకల్లు-పీలకంతాపురము కలుపు రహదారి (వయా జమ్ములవలస పెద్దతోటమండ) 3 00 వ కి. మీ. నుండి 6.00 వ కి. మీ. వరకు రహదారి నిర్మాణం మరియు మెటలింగు చేయుటకు.	రూ. 7,500/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) ఎడిషనల్ ఇన్వెస్టిగేషన్ డివిజను, ఎల్విన్ పేట.	రూ. 51.50	9 మాసములు
2	గరివిడి గర్భంరోడ్డు కి. మీ. 0 00 నుండి 16 00 వరకు ఇంప్రూవ్‌మెంటు చేయుటకు.	రూ. 17 500/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) శ్రీకాకుళం.	రూ. 72.10	12 మాసములు

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్. అండ్ బి) విశాఖపట్టణం సర్కిల్, విశాఖపట్టణం వారికి టెండరు షెడ్యూల్సు ఖరీదును పబ్లిక్ వర్క్స్ డి. III అందర రెమిటెన్సు పైన తెలియపర్చిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్. అండ్ బి.) వారి ఎక్కౌంటుకు చెల్లించిన చలానాతో అటెస్టెడ్ రిజిస్ట్రేషను రుజువుతో సహా 25-9-71 వ తేదీకి పంపవలెను.

టెండరు షెడ్యూల్సు 27-9-71 నుండి 1-10-71 వ తేదీ వరకు సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్. అండ్ బి.) విశాఖపట్టణం ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. ఏ కారణము లేకుండానే ఏ ఒక్కటిగాని అన్ని టెండర్లుగాని రద్దుపరచుటకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి హక్కు గలదు. షెడ్యూల్సు ఖరీదు ఏటి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

(సం.) పి. ఎతిరాజులు
సూపరింటెండింగ్ ఇంజనీరు
రహదార్లు భవనముల శాఖ
విశాఖపట్టణం సర్కిలు - విశాఖపట్టణం.



సెప్టెంబర్ 24 విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

"మనిషికొక మనసు
మనసుకొక మనిషి"
మానవత్వానికిది పునాది!

ఈమధుర భావానికి
సజీవ రూపకల్పన

సురేష్ మూవీస్

ప్రేమనగర్

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు నిర్మాత: డి. రామానాయుడు
కథ: కోడూరి కౌసల్యాదేవి రచన: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె. వి. మహదేవన్
కెమెరా: ఎస్. వెంకటరత్నం M.I.C.A. కళ: ఎస్. కృష్ణారావు ఎడిటింగ్: మార్తాండ్
నవయుగ

పల్లెసీమా మనపంటసీమా!

బాబు పిక్చర్స్

బంగారుతల్లి

సోల్ డిస్ట్రిబ్యూటర్స్
లక్ష్మీ కంబైన్స్

లక్ష్మీఫిలింస్
8 రోజ్.

2 వ.వారం

దర్శకత్వం: చాణక్య
నిర్మాతలు: చేగొండి హరిబాబు నాచు శేషగిరిరావు సంగీతం: యస్. రాజేశ్వరరావు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వేములపల్లి శ్రీకృష్ణ, ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్. విజయవాడ-4. R. No. 1138/57